**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:180 | శుక్రవారం జనవరి 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### 'టీమ్ ఇండియా' అని పిలవొద్దంటూ పిటిషన్:
## సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

## ఇండిగోకు 'డిసెంబర్' దెబ్బ.. లాభంలో 78 శాతం క్షీణత




2లో

## మూడు రోజుల నష్టాలకు బ్రేక్.. రాణించిన సూచీలు



2లో

## ఏపీలో టాటా గ్రూప్ ప్రాజెక్టులు వేగవంతం చేయండి: సీఎం చంద్రబాబు



- కీలక ప్రాజెక్టులు: విశాఖపట్నంలో టీసీఎస్ (ఐజూ) డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతిలో క్వాంటం వ్యాలీ, మరియు కర్నూలులో సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై ప్రధానంగా చర్చించారు.
- ప్రాజెక్టుల వేగవంతం: రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టిన టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం కోరారు.
- ఇన్నోవేషన్ హబ్: 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ల నిర్వహణ కోసం టాటా ట్రస్ట్ నుండి ప్రత్యేక అధికారులను పంపిస్తామని చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

2లో

## 'చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్'.. స్టడీ చేస్తున్నాం: మంత్రి నారా లోకేశ్

- ఆస్ట్రేలియా తరహా నిర్ణయం: ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలపై ఉన్న సోషల్ మీడియా నిషేధాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయడంపై ప్రభుత్వం పరిశీలిస్తోంది.
- కంటెంట్ అవగాహన: చిన్న పిల్లలు సోషల్ మీడియాలో చూసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరని, అందుకే ఒక వయస్సు పరిమితి అవసరమని లోకేశ్ అభిప్రాయపడ్డారు.
- చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్: దీని కోసం బలమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు.



దావోస్: ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించింది. ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు.

"ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం" అని లోకేశ్ వెల్లడించారు.

**సీఎం రేవంత్‌తో లోకేశ్ భేటీ**

దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. "రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు.

## తిరుమలలో 'రథసప్తమి'..
### 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు: బీఆర్ నాయుడు

తిరుమల: తిరుమల శ్రీవారి సన్నిధిలో ఈనెల 25న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు.

2లో



## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దావోస్ పర్యటనపై దుష్ప్రచారం తగదు: రవినాయుడు




తిరుపతి: ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనపై వైకాపా శ్రేణులు దుష్ప్రచారం చేయడం దారుణమని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియం, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్రాభివృద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ ఐటీ మంత్రిగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధికి బీజం వేశారని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో హత్యా రాజకీయాలు, విధ్వంసాలు, అరెస్టులు, బెదిరింపులు, దోపిడీలకు మాత్రమే జరిగాయని విమర్శించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయాయని తెలిపారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 5. 13 లక్షల ఉద్యోగాలు కల్పించిందని రవినాయుడు గుర్తు చేశారు.

## జగన్ పొర్లు దండాలయాత్ర చేసినా ప్రజలు నమ్మరు: ఎమ్మెల్సీ పంచుమర్తి



అమరావతి: జగన్ పాదయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా ప్రజలు నమ్మరని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. నాటి వైకాపా అరాచక పాలనను తలచుకుంటేనే ప్రజలు వణికిపోతున్నారని చెప్పారు. "అధికారంలో ఉన్న ఐదేళ్లూ వైకాపా నేతలు రాష్ట్రాన్ని రాబంధుల్లా పీక్కుతిన్నారు. అప్పుడు ఇచ్చిన హామీలు అమలుచేయని జగన్.. ప్రజల్లోకి ఎలా వెళ్తారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి సుస్థిరపాలనను ప్రజలు కోరుకుంటున్నారు" అని అనురాధ అన్నారు.

## జూన్ తర్వాత మళ్లీ రాజకీయ ప్రవేశం గురించి చెబుతా: విజయసాయిరెడ్డి

- కోటరీ ప్రభావం: జగన్ చుట్టూ ఉన్న ఒక 'పనికిమాలిన కోటరీ' వల్ల తాను పార్టీలో క్రమంగా సైడ్‌లైన్ అయ్యానని, జగన్ కూడా వారి మాటలే నమ్మారని ఆవేదన వ్యక్తం చేశారు.
- నెం-2 స్థానంపై వ్యాఖ్య: ప్రాంతీయ పార్టీల్లో ఎవరూ నంబర్-2 ఉండరని, తనను కేవలం కేసుల విషయంలోనే నంబర్-2గా ముద్ర వేశారని.. లాభాల్లో మాత్రం తన స్థానం 100 తర్వాతేనని ఎద్దేవా చేశారు.
- విమర్శల ఉపసంహరణ: జగన్ తనపై చేసిన విమర్శలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: వచ్చే జూన్ తర్వాత మళ్లీ రాజకీయ ప్రవేశం గురించి మాట్లాడతానని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ విచారణ ముగిసిన తర్వాత మీడియాతో విజయసాయి మాట్లాడారు.

"అధికారంలోకి వచ్చిన కొత్తలో నాకు నెంబర్-2 స్థానం ఇచ్చారు. పనికిమాలిన కోటరీ వల్ల మెల్లగా బయటకు వచ్చా. నా దురదృష్టం వల్ల జగన్ కూడా కోటరీ మాటలు నమ్మారు. 2020 నుంచి నన్ను సైడ్‌లైన్ చేశారు. పార్టీ నుంచి ఎందుకు వెళ్లారని నన్ను ప్రశ్నించారు.

2లో



# మున్సిపల్ కార్మికుడి మృతి తీరని లోటు

## తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి 22)**
గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ కార్మికుడు వాటర్ శ్రీదుర్గ కుమార్ ( జూష్ట్రష )గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మికుడిగా అందించిన సేవలను గుర్తుచేస్తూ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీదుర్గా కుమార్ మరణించడం కుటుంబానికి ఎంతో తీరని లోటు అన్నారు.ఆయన మున్సిపల్ ఉద్యోగం వారి కుటుంబ సభ్యులకు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# తునికాకు సేకరణకు తక్షణమే టెండర్లుపిలిచి వేలం నిర్వహించాలి. సకాలంలో మోడెం కొట్టించాలి. అని

## జిల్లా అటవి శాఖ అధికారి కి రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 22**
మహబూబాబాద్ జిల్లా డి.ఫ్.ఓ(జిల్లా అటవి శాఖ అధికారి) కి వారి కార్యాలయంలో పార్టీ మరియు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
రాష్ట్రంలో 5 లక్షల మంది కార్మికులు సీజన్లో తునికి ఆకు సేకరణను తమ జీవనోపాధిగా మార్చుకుని బతుకుతున్నారు. ఇది వారికి ఒక పంట లాంటిది. రాష్ట్రంలో 249 ఆకు సేకరణ యూనిట్లు ఉన్నవి. ప్రతి సందర్భంలో మోడెం కొట్టడంలో చాలా ఆలస్యం అవుతున్నది. అందువలన ఆకు నాణ్యతగా రావడం లేదు. కావున తక్షణమే టెండర్లు పిలిచి వేలం నిర్వహించి, సకాలంలోమోడెం కొట్టించే ఏర్పాట్లు చేయాలి. అలాగే వేలం సమయంలో కాంట్రాక్టర్ల సిండికేట్ను నిషేధించాలి. బినామీ పేరుతో ఉన్న గుత్తేదారులను కూడా నిషేధించాలి. బినామి లీజులను తిరస్కరించాలి.
గత 2003, 2004, 2005 సంవత్సరాలలో ఉన్న బకాయి పడిన బోనస్ ను ఇవ్వాలి. బోనస్ విషయంలో జరిగిన అవినీతి స్కాన్ పై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి.
వీరికి ఆకు సేకరణ సమయంలో అడవి లో చుట్టూ, పుట్ట, ఎండలో తిరుగుతూ ఆకు సేకరించాలి. ఆ సమయంలో ప్రకృతి నుండి కానీ, విషపురుగులు, పాములు, ఎండ దెబ్బ తగలడం, సమయానికి మంచినీరు దొరకకపోవడం వగైరా ప్రమాదాలు ఎదురవుతున్నాయి. ఈ ఆకు సేకరణ సమయంలో ప్రమాదాల బారినపడి చనిపోయిన వారికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా, గాయపడిన వారికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ప్రభుత్వం రేటు ప్రకటించి 50 యాకుల కట్టకు 6 రూపాయలు ఇవ్వాలి.
రైతు పత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకుడు ఎస్.కె మదార్ ,సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా నాయకుడు హనుమంత రెడ్డి భాస్కర్ రెడ్డి,ఐ ఎఫ్ టి యు డివిజన్ నాయకుడు ఎడ్ల మల్లయ్య, రైతు కూలి సంఘం కార్యకర్తలు షేక్ మౌలానా, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం



**జనసముద్రంన్యూస్: లక్షట్టిపేట: జనవరి 22:**
వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేసి తమ సత్తా చాటుతారని ఆ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంతెన సంపత్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం ఆదేశాలతో తెలంగాణలోని అన్ని జిల్లాలోని మున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందన్నారు. జనసేన పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం పనిచేస్తోందని వివరించారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా తమ సిద్ధాంతాలు పని చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ఆడహాక్ కమిటీ మెంబర్ మాయ రమేష్,రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు సాగర్, అప్పని రక్షత్ వర్మ, నాయకులు బియ్యాల దినేష్, అజ్మీరా సాయి, ప్రవీణ్, అవునూరి కిరణ్, శేఖర్,తన్నీరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో టాటా గ్రూప్ ప్రాజెక్టులు వేగవంతం చేయండి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి
దావోస్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని.. చంద్రశేఖరన్ అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకోవడానికి ఇదో మంచి వేదిక అని సీఎం అన్నారు. ఏపీనీ బ్రాండ్ చేయడానికి, కొత్త పాలసీలపై మార్కెట్‌లో అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో జరిపిన చర్చల్లో ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని చంద్రబాబు చెప్పారు.
మూడు రోజులు వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఏఐ, అగ్రికల్చర్, టూరిజం వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలు వివరించామన్నారు. గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, పాలసీల కారణంగా నేడు ప్రతీ రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు పెరుగుతున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను టాటా సన్స్ ఛైర్మన్ పంచుకున్నారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతి క్వాంటం వ్యాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై టాటా ట్రస్ట్ నుంచి ప్రత్యేకంగా అధికారులను పంపి దీనిపై చర్చిద్దామని చంద్రశేఖరన్ చెప్పారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో 3 స్పోర్ట్స్ సిటీలు నిర్మించే ఆలోచనలో ఉన్నామని, ఈ రంగంలో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరగా అన్నింటినీ సమీక్షించి ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు.

# తిరుమలలో 'రథసప్తమి'..

మొదటి పేజీ తరువాయి
తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్ల వివరాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.
"రథసప్తమి రోజున ఏడు వాహనసేవలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై.. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో వాహనసేవలు ముగుస్తాయి. వైకుంఠ ద్వార దర్శనాలు, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. అలాగే రథసప్తమి వేడుకలను కూడా వైభవంగా నిర్వహిస్తాం. రద్దీ దృష్ట్యా తిరుపతిలో 24 నుంచి 26 వరకు సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీ రద్దు చేశాం. మాడవీధుల్లో 3,700 మంది శ్రీవారి సేవకుల సాయంతో 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. 1,260 మంది పోలీసులు, 1200 మంది విజిలెన్స్ సిబ్బందితో భక్తులకు భద్రతా ఏర్పాట్లు చేశాం. ఆర్టీసీ బస్సుల ద్వారా 2,300 ట్రిపులు నడిచేలా ప్రణాళికలు రూపొందించాం. వాహనసేవల ముందు 56 కళా బృందాలతో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఉంటాయి. 2.50 లక్షల మంది భక్తులు రథసప్తమి వేడుకలకు వస్తారని అంచనా" అని తెలిపారు. అంతకుముందు తిరుమలలోని నాలుగు మాడవీధుల్లో తితిదే అధికారులతో కలిసి బీఆర్ నాయుడు తనిఖీలు చేశారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యాలపై తితిదే, విజిలెన్స్ అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## సాక్ష ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**జనసముద్రం న్యూస్ జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య జవ్వాజి ప్రసాద్ గౌడ్**





పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని న్యాయవాది ప్రసాద్ గౌడ్ అన్నారు కోనరావుపేట మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాల 47 మంది విద్యార్థులకు సాక్ష దినపత్రిక ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సాక్ష దినపత్రికలో వచ్చే స్టడీ మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు దాన్ని సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళీ నాయక్ ప్యాక్స్ మాజీ డైరెక్టర్ జవ్వాజి దేవయ్య గౌడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్.. శిక్ష గా ట్రాఫిక్ విధుల్లో మందుబాబులు

**జన సముద్రం న్యూస్ : జనవరి 22 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**



మద్యం మత్తులో వాహనం నడుపుతూ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడినా కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్ , చందపల్లి కి చెందిన పర్శ తిరుపతి, చిన్నకల్వల కు చెందిన మెరుగు సతీష్ మరియు ఖిలవనపర్తి కి చెందిన తలారి రాహుల్ అని నలుగురు వ్యక్తులను కోర్ట్ ముందు హాజరుపరచగా పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల రూ.500/- జరిమానా విధించడంతో పాటు, 2 రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానిలో భాగంగా గురువారం రోజు పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విచారణ ఎదుర్కొన్న మందుబాబులకు తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో కమాన్, బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తించారు.

# 'టీమ్ ఇండియా' అని పిలవొద్దంటూ పిటిషన్:

మొదటి పేజీ తరువాయి
బీసీసీఐ నేతృత్వంలో ఏర్పాటైన జట్టును 'టీమ్ ఇండియా'గా అభివర్ణించకుండా ప్రసారభారతికి ఆదేశాలివ్వాలంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి పిటిషన్లతో కోర్టులపై భారం మోపొద్దంటూ పిటిషనర్‌కు చురకలంటించింది.
న్యాయవాది రీపక్ కన్సల్ ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ప్రైవేటు సంస్థ అయిన బీసీసీఐ నేతృత్వంలోని జట్టును 'టీమ్ ఇండియా' 'భారత జాతీయ జట్టు' అని పిలవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. దీనికి కేంద్రం నుంచి కూడా ఎలాంటి అనుమతులు లేవని వాదించారు. దీనిపై ధర్మాసనం అసహనం వ్యక్తంచేస్తూ.. పిటిషన్‌ను కొట్టివేసింది. 'మీరు ఇంట్లో కూర్చుని ఇలాంటి పిటిషన్లు తయారుచేస్తున్నారు. ఈ పేరుతో మీకు వచ్చిన సమస్య ఏంటి?' అని ధర్మాసనం న్యాయవాదిని ప్రశ్నించింది. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రతిచోటా ఆ జట్టు ఆడుతున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పిటిషన్ దాఖలు చేయడం కోర్టు సమయంతో పాటు మీ సమయాన్ని కూడా వృథ చేయడమేనని మండిపడింది.

# ఇండిగోకు 'డిసెంబర్' దెబ్బ.. లాభంలో 78 శాతం క్షణత


మొదటి పేజీ తరువాయి
దిల్లీ: ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ గురువారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.549.1 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2448.8 కోట్ల లాభంతో పోలిస్తే 78 శాతం క్షణత నమోదైంది. కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు, గతేడాది డిసెంబర్‌లో తలెత్తిన విమాన సేవల్లో అంతరాయం వంటివి లాభాలపై ప్రభావం చూపాయి.కొత్త కార్మిక చట్టాల అమలుకు రూ.969 కోట్లు, కార్యకలాపాల అంతరాయాల కారణంగా రూ.577 కోట్లు ఖర్చుయినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తంగా ఈ త్రైమాసికంలో రూ.1546 కోట్లు ప్రభావం పడినట్లు పేర్కొంది. కరెన్సీ లావాదేవీలకు సంబంధించి డాలర్ ఆధారిత భవిష్యత్ చెల్లింపుల కోసం మరో రూ.1,035 కోట్లను డిసెంబర్ త్రైమాసికంలో మినహాయించినట్లు ఇండిగో పేర్కొంది. మొత్తం ఆదాయం రూ.24,540.6 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.22,992.8 కోట్లతో పోలిస్తే కాస్త పెరిగింది.
గతేడాది డిసెంబర్‌లో వందలాది విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో టికెట్ మొత్తాలను కంపెనీ రిఫండ్ చేసింది. ప్రయాణికులకు పరిహారం చెల్లించడంతో పాటు, గుడ్‌వెల్ గెశ్చర్ ఓచర్ల కింద ఒక్కో ప్రయాణికుడికి రూ.10వేలు చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. దీంతో పాటు ఇటీవల డీజీసీఏ ఇండిగోకు రూ.22 కోట్ల జరిమానా విధించడంతో పాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారెంటీ చెల్లించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 10 వరకు వింటర్ షెడ్యూల్‌లో 10 శాతం కోత పెట్టింది. ఈ ప్రభావం తాజా త్రైమాసిక ఫలితాల్లో కనిపించింది. రాబోయే త్రైమాసికంలోన ఈ ప్రభావం పడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మూడు రోజుల నష్టాలకు బ్రేక్.. రాణించిన సూచీలు

మొదటి పేజీ తరువాయి
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఈయూపై విధించిన టారిఫ్‌లపై ట్రంప్ వెనక్కి తగ్గడం, భారత్‌తో త్వరలో అద్భుతమైన ట్రేడ్ డీల్ ఉండబోతోందంటూ దావోస్ వేదికగా ఆయన చేసిన ప్రకటన మార్కెట్‌లో ఉత్సాహాన్ని నింపింది. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు లాభాలతో ముగిశాయి.సెన్సెక్స్ ఉదయం 82,459.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,909.63) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,783.18 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 397.74 పాయింట్ల లాభంతో 82,307.37 వద్ద ముగిసింది. నిఫ్టీ 132.40 పాయింట్ల లాభంతో 25,289.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠాల నుంచి కాస్త కోలుకుని 91.62గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నెల్, టైటాన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.55 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4824 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# జూన్ తర్వాత మళ్లీ రాజకీయ ప్రవేశం గురించి చెబుతా: విజయసాయిరెడ్డి

మొదటి పేజీ తరువాయి



మద్యం స్కామ్ అనేదాన్ని నేను నమ్మడం లేదని చెప్పా. నేను రూ.వందల కోట్లు సంపాదించానని కోటరీ ఆరోపణలు చేసింది. నా కుమార్తెను ఇచ్చినంత మాత్రాన ఆ ఆస్తులన్నీ నావి కావు. విశాఖలో ఆస్తులు సంపాదించానని నాపై దుష్ప్రచారం చేశారు. నా ఆస్తులని రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకొంటానని చెప్పా. విశాఖలో ఒక్క అపార్ట్‌మెంట్ తప్ప నాకేమీ లేదు. నాపై దుష్ప్రచారం చేసిన వారికి సరైన బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నా. నాకు సంబంధంలేని విషయాల్లో నన్ను ఇరికించారు.విజయసాయిరెడ్డి భయపడే వ్యక్తి కాదు. అధికారం అనేది ఎవరికీ శాశ్వతం కాదని గ్రహించాలి. నేను రాజకీయాల నుంచి విరమించుకోలేదు. రాజకీయాల్లో స్ట్రాటజీ ఉండాలి.. అలాగే ముందుకెళ్లాలి. ఏడాదిగా నేను వ్యవసాయం చేసుకుంటున్నా. అప్పుడప్పుడు ట్వీట్లు మాత్రమే పెట్టా. నేను ఎవరినీ విమర్శించలేదు.. జగనే నన్ను విమర్శించారు. విజయసాయి ఎవరి వద్ద చెయ్యి చాచడు. నాపై చేసిన వ్యాఖ్యలను జగన్ విత్‌డ్రా చేసుకోవాలి. జగన్ వద్ద నేను పాలేరులా పనిచేశా. కోటరీ మాటలు నమ్మి పొగబెట్టి బయటకు పంపించారు. నా సమాధానాలు కొన్నింటిని ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి కొన్ని సమాధానాలు మాత్రం రికార్డు చేయలేదు. మద్యం స్కామ్ జరిగిందా? లేదా? అని అడిగారు. నాకు తెలియదని చెప్పా. ఆ స్కామ్‌లో ఉన్నవారినే అడగాలని చెప్పా. నెంబర్-2 మీకు తెలియదా అని అడిగారు. ప్రాంతీయ పార్టీల్లో నెంబరు-2 స్థానం ఉండదు. నెంబరు-2 అని నాపై ముద్రవేశారు. కేసుల విషయంలో నేను నెంబర్-2 అవుతాను. లాభాల విషయంలో మాత్రం నా స్థానం వంద తర్వాతే. నన్ను మళ్లీ విచారణకు పిలుస్తారని అనుకుంటున్నా" విజయసాయిరెడ్డి తెలిపారు.

# సరైన పత్రాలతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 22, 2026:

వ్యవసాయ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలో పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలం రాంపూర్ గ్రామంలో భూముల రీ సర్వే చేయడంపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ జ్యోత్స్న, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నిజాం పాలన సమయంలో భూములు అన్ని వారి ఆధీనంలో ఉండేవని, భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత సీలింగ్, ఇనాం, లావుని పట్టాలు, 38- ఈ, పట్టా భూములు వంటి అనేక రకాలుగా విభజించి సర్వే నెంబర్, ఖాతా నెంబర్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో జరిగిన భూమార్పులకు సంబంధించి న్యాయస్థానాలలో కొన్ని కేసులు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జాతీయ రహదారుల విస్తరణలో పోతున్న భూములకు పరిహారం అందించడంలో అసలు పట్టాదారులు, అనుభవదారుల విషయంలో సమస్యలు ఏర్పడి





పరిహారం జారీలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూమి రకాల వారీగా క్రమబద్ధీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అందిన దరఖాస్తులలో అర్హులను రికార్డులను సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ పొందుపరచడంతో, భూముల నమోదు విషయంలో పొరపాట్లు తలెత్తినట్లయితే సదరు దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. పట్టాదారు మరణించినట్లయితే అట్టి భూమి వారసుల పేరిట మార్చేందుకు సరైన పత్రాలు సమర్పించాలని తెలిపారు. అన్ సర్వేయిడ్ భూముల జాబితా క్రింద నమోదు అయిన భూములకు సంబంధించి భూ భారతిలో దరఖాస్తు చేసుకున్నట్లయితే రికార్డులను సరి చూసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యలపై అందిన దరఖాస్తులను వివిధ స్థాయిల వారీగా పరిశీలించడం జరుగుతుందని, పహాని పరంగా భూ వివరాలను నిర్ధారించుకుని మ్యాపు రూపొందించడంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, రికార్డులలో వివరాల నమోదు తరువాత సవరించడం కష్టతరమని, నమోదుకు ముందే నిర్ధారించుకోవాలని తెలిపారు. హద్దుల నిర్ధారణ, క్షేత్రస్థాయి పరిశీలన, రెవెన్యూ రికార్డుల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం రేపల్లెవాడ గ్రామంలో గల మహేశ్వరి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలని, సకాలంలో రైతుల ఖాతాలలో సంబంధిత నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తంగళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న వంటశాల నిర్మాణ పనులు, మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గృహహింస చట్టంపై మహిళలు అవగాహన పెంచుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 22

మహబూబాబాద్ జిల్లా లో గృహహింస బారి నుండి మహిళలను రక్షించే చట్టంపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి నాగేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గుమ్ముడూరు రైతు వేదికలో అంగన్వాడి మహిళలకు గృహహింస చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నాగేశ్వరరావు, వై. చెన్నమల్లారెడ్డి, వి. రాజ్ కృష్ణలు గృహహింస చట్టంతో పాటు వివిధ చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. గృహహింస జరిగినప్పుడు మహిళ తీసుకోవలసిన చర్యలు మరియు న్యాయస్థానాల ద్వారా వారికి అందే వివిధ సౌకర్యాలను గురించి నాగేశ్వరరావు వివరించగా, గృహహింస వరకట్న కేసులు




మరియు విడాకులు ఆస్తితగాదా తదితర కుటుంబ సంబంధిత కేసులలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యాన్ని న్యాయవాది వై చెన్న మల్లారెడ్డి వివరించారు. మహిళలకు న్యాయ సేవా సంస్థ ద్వారా అందే ఉచిత న్యాయ సహాయం తదితరాల గురించి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ వివరించారు. కార్యక్రమ నిర్వహణకు జిల్లా సంక్షేమ అధికారిని సబిత, వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరెడ్డి తదితరులు సహకరించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన: దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జన సముద్రం న్యూస్.జనవరి 22. నల్గొండ జిల్లా. దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు.ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి,వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.అనంతరం రోగులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి,స్వయంగా భోజనం చేయడం జరిగింది.

వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ







సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలి.

**• మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్., ఐపీఎస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 22

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు పురోగతి మరియు కోర్టు ఫలితాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో నేరాల గుర్తింపు మరియు డిటెక్షన్‌లో సీసీ కెమెరాల వినియోగంపై చర్చించారు. కీలక ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా నమోదైన పెండింగ్ కేసులు, డిటెక్టెడ్




కేసులు మరియు కన్విక్షన్ సాధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. తీవ్రమైన మరియు వివాదాస్పద కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు జరిపి, బలమైన సాక్ష్యాలతో చార్జ్ షీట్లు దాఖలు చేయడం ద్వారా కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్ కేసుల తగ్గింపును లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.

గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కేసులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర స్థాయి సమన్వయంతో దర్యాప్తు చేపట్టాలని తెలిపారు.

అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్‌ను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. రాత్రి వేళల్లో పట్టణాలు, గ్రామాలు, హైవేలు, ఒంటరి ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహించడం ద్వారా నేరాలను ముందుగానే నివారించాలని, ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో పోలీస్ శాఖలోని అన్ని స్థాయిల అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని తెలిపారు. ఫీల్డ్ పోలీసింగ్, దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

అనంతరం వివాదాస్పద కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి కోర్టుల్లో కన్విక్షన్లు సాధించిన పోలీస్ అధికారులకు అభినందన పత్రాలు అందజేశారు.

## చదువుతోపాటు క్రీడలు ముఖ్యం పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు

**• ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం**

ఎల్కతుర్తి, జనవరి 22 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల క్రీడా ప్రదర్శనలు, వ్యాయామ విన్యాసాలు, పాటలతో అలరించారు. క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ స్పోర్ట్స్ మీట్ మూడు రోజుల పాటు కొనసాగనుందని, ఈ సందర్భంగా అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, లాంగ్ జంప్, షార్ట్ పుట్ తదితర వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. క్రీడల వల్ల పిల్లలకు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. గెలుపోటములు సహజమేనని, అయితే పోటీతత్వం పెరగడం ద్వారా విద్యార్థులు జీవితంలో ముందుకు సాగేందుకు ఇది దోహదపడుతుందని



అన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపా ధ్యాయులు సరిత, లావణ్య, శ్వేత, మమత, సురేష్, ఆశా బేగం, కిషోర్, కృష్ణ, కవిత, గీత, స్వప్న, శ్రావణి, కావ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**బీజేపీ మండల అధ్యక్షలు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్**

ఎల్కతుర్తి జనవరి 22 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలంలోని సూరారం శివారులో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లో స్థానిక యువతి యువకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షలు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలో రిలయన్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ స్థాపించడం హర్షణీయమైన విషయమేనని అన్నారు. అయితే ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక యువతను విస్మరించ కూడదని స్పష్టం చేశారు. వారి విద్యార్హతలు నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలు కల్పించాల్సిన



బాధ్యత కంపెనీ యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కంపెనీ యాజ మాన్యంతో చర్చించి స్థానిక మండలానికి చెందిన యువతి యువకులకే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే పరిశ్రమల స్థాపనకు ప్రజల మద్దతు మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# జిలుగుల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**• 39వేల రూపాయల చెక్కును అందించిన గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు**

ఎల్కతుర్తి జనవరి 22 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్ అధ్యక్షతన గురువారం జీలుగుల గ్రామానికి చెందిన తంగేళ్ల సారయ్య కు అత్యవసర చికిత్స కోసం సీఎం సహాయనిధి మంజూరైన 39వేల రూపాయల విలువైన చెక్కును లబ్ధిదారునికి చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పేదలు, నిరుపేదల సంక్షమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల కష్టాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందనిచెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని మండలంలోని అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్,మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి,రావుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ ముచ్చ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావుల లక్ష్మణ్, రావుల వీరయ్య,కుక్కల ఓదెలు, ఆరేపల్లి ప్రభాకర్, ఘనబోయిన తిరుపతి, స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వాడ నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ మడిచర్ల లక్ష్మ కృష్ణ యాదవ్ వాటర్ క్యాన్ పంపిణీ...

జన సముద్రం న్యూస్:

భువనగిరి పట్టణం లోని స్థానిక 19వార్డ్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారం తో దివిస్ ల్యాబ్ వారి సుజన్యం తో కమ్మరి వాడ లో వాటర్ ప్లాంట్ మరియు వాటర్ క్యాన్ లో వాడిచార్ల లక్ష్మ కృష్ణ యాదవ్ గారి ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో పోత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగ్గెళ్లపల్లి రవి కుమార్ బర్రె జహంగీర్ వార్డ్ మాజీ కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మ కృష్ణ యాదవ్ తాడూరి మల్లేష్ చిన్నగారి బలరాం తాడూరి అంజయ్య వాడిచార్ల శ్రీరామ్ తాడూరి చందరయ్య చిన్న గారి బాలరాజు ఉడుత ఆగయ్య డాకూరి ప్రకాష్ నాగారం శంకర్ వాడిచార్ల శరత్ సాయి ప్రదీప్ తదితరులు పాల్గున్నారు.





## స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గారికి కేంద్ర ప్రభుత్వం ఐ.ఎ.ఎస్. గా హెూదా...

జన సముద్రం న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా లో విధులు నిర్వహిస్తున్న స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గారికి కేంద్ర ప్రభుత్వం ఐ.ఎ.ఎస్. గా హెూదా ఖరారు చేయడంతో గురువారం రోజు భువనగిరి, చౌటుప్పల్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు, సూపరింటెండెంట్లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచశీ అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.



# అవగాహన కలిగి ఉండడమే నిజమైన అప్రమత్తత

● బి మండల విద్యాశాఖ అధికారి పుల్లారావు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జనవరి 22 ::



మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడమే అసలైన అప్రమత్తత అని పిల్లలు మహిళలు ఎవరూ కూడా అక్రమ రవాణాకు గురి కాకుండా సురక్షతంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లారావు అన్నారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక ఆలపాడు ఉన్నత పాఠశాల నందు సురక్షత గ్రామ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృతమైన నేరం అని అది ఏ రూపంలోనైనా మహిళలను పిల్లలను అక్రమ రవాణాకు గురి చేస్తుందని హెచ్చరించారు. పేదరికం విద్య లేకపోవడం అవగాహన కలిగి ఉండకపోవడం బాల కార్మికత వైకల్యం ఉన్న వ్యక్తులు అసురక్షత వలసలు లేదా ఆధునిక బానిసత్వం ఈ విధంగా వివిధ రూపాలలో అక్రమ రవాణా దారులు తమ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు మరియు బాలికలు 71 శాతం మంది ఉన్నారని వీరిలో 99 శాతం మంది లైంగిక దోపిడి కోసం అక్రమ రవాణా చేయబడ్డారని విచారం వ్యక్తం చేశారు.

మనదేశంలో ఏటా మహిళలు లైంగిక అక్రమ రవాణాకు గురవుతున్నారని వారిలో 40% మంది యుక్త వయస్కులు మరియు పిల్లలు అని వారిలో కొందరు 9 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు అన్న విషయాన్ని గుర్తు చేశారు. కావున మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ డైల్ 100 లేదా జాతీయ లైంగిక అక్రమ రవాణా 18004198588 అను నెంబర్కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మండలానికి మంచి పేరు తేవాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మరో అతిథి పోలీస్ భరోసా కేంద్రం ఎస్ ఐ షాహినా మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా నిరంతరం బాలికలకు మహిళలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లైంగిక నేరాల పట్ల బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మంచి స్పర్శ చెడు స్పర్శ గృహహింస తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పిల్లలు మహిళలు సురక్షతంగా ఉండడానికి అత్యవసర సమయాలలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ ల గురించి పని ప్రదేశాలలో పాఠశాలలో ఇతర ప్రదేశాలలో ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీం ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని వారి రక్షణ కొరకు డయల్ 100 మరియు 112 నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అలాగే బాల బాలికలు అంతర్జాలంలో లైంగిక వేధింపులకు గురికాకుండా అలాగే ఎటువంటి అపరిచిత వ్యక్తులను ఆన్లైన్లో నమ్మకుండా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టు లాంటివి ఏమీ ఉండవని ఏదైనా సహాయం అవసరమైతే 1930 కి ఫోన్ చేసి తెలపాలన్నారు.

స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలతో సురక్షత గ్రామ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మూడు బాల్య వివాహాలు జరిగితే అందులో ఒక బాలిక భారతదేశనికి చెందినదిగా ఉన్నారని భారత దేశవ్యాప్తంగా 223 మిలియన్ల బాల్య వధువులు ఉన్నారని వారిలో 102 మిలియన్ల మంది 15 ఏళ్ల నిండకముందే వివాహం చేసుకుంటున్నారని తద్వారా బాలికలు అనేక రకాలైనటువంటి మానసిక శారీరక ఆర్థిక సామాజిక ఒత్తిడిలకు గురవుతున్నారని గృహహింస లైంగిక హింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణా చేసిన వారిలో కేవలం ఒక శాతం మంది మాత్రమే రక్షించబడుతున్నారని 99 శాతం మంది అసలు ఏమైపోతున్నారు తెలియకుండా ఉండే పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సురక్షత గ్రామ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి మానవ అక్రమ రవాణా పై అవగాహన కొరకు కామిక్ పుస్తకాలను అందిస్తూ వారి కుటుంబాలలో కూడా ఈ విషయం పట్ల చర్చ జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత, భరోసా కేంద్రం ఎస్ఐ షాహినా, కోఆర్డినేటర్ రాజకుమారి, టీం సభ్యులు సునీత, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి , కిరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, బోనకల్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# "నా భారత్ - నా ఓటు"

మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్, జనవరి 22 2026:



ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ – నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సంబంధిత ఫోటోలు, వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాలలో అప్ లోడ్ చేయాలని, ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఓటరు దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అధికారులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్యంపై సర్పంచ్ కమలాకర్ వినతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 22



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గుండంరాజుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గునిగంటి కమలాకర్ సంబంధిత అధికారులకు లేఖలు అందజేశారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయనున్న క్లస్టర్ ఎంపికలో గుండంరాజుపల్లిని చేర్చాలని మండల వ్యవసాయ అధికారికి సర్పంచ్ గునిగంటి కమలాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో సాగు చేయడంతో పాటు భూమి సార పెరిగే అవకాశం ఉందని లేఖలో పేర్కొన్నారు. గ్రామ రైతులు ఇప్పటికే ఈ విధానంపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అదే విధంగా, నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో ప్రజారోగ్య సేవలలో మార్పులు అవసరమయ్యాయని పేర్కొంటూ పీహెచ్‌సీ వైద్యాధికారికి మరో లేఖ రాశారు. ప్రస్తుతం పీహెచ్‌సీ సెంటర్ దూరంగా ఉండటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున మా గ్రామమైన గుండం రాజు పల్లికి సబ్ హెల్త్ సెంటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ జనాభా సుమారు 2200 మంది ఉండటంతో పాటు గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారని లేఖలో వివరించారు. ఈ పరిస్థితుల్లో గుండంరాజుపల్లి గ్రామంలోనే హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే జనాభా ప్రాతిపదికన కొత్త ఆశా వర్కర్‌ను నియమించాలని సర్పంచ్ కమలాకర్ అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజారోగ్య సేవల మెరుగుదల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని చెప్పారు.

# ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

● ఆవిష్కరించిన సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్

ఎల్కతుర్తి జనవరి 22 (జనసముద్రం)





ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల పక్షన నిలబడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎల్కతుర్తి మండలంలోని పాత్రికేయుల పాత్ర ముందు వరసలో ఉందని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై దివ్య అన్నారు. గురువారం స్థానిక సీఐ ఆఫీసులో మరియు పోలీస్ స్టేషన్లో ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం సిఐ పులి రమేష్, ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ వంగర ఎస్సై గోలిపెల్లి దివ్య మాట్లాడుతూ, పత్రికలు సమాజానికి ముఖ్య భూమిక పోషిస్తున్నాయని ప్రజలకు ప్రభుత్వాలకు ఒక వారధిలా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాతూరి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు శ్రీరామోజు సతీష్ చారి, గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షుడు ఉదయ చందర్, ప్రచార కార్యదర్శి నల్ల రాజిరెడ్డి, కోశాధికారి కందుకూరి మహేష్ చారి, కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ, కార్యవర్గ సభ్యుడు ఎర్రోళ్ల సతీష్,మరియు పోలీస్ సిబ్బంది మల్లేశం, సారంగపాణి, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుప్రియ, దివ్య, లోకిని స్వరూప, తదితరులు పాల్గొన్నారు,

## హజరత్ సయ్యద్ సులేమాన్ షా ఖాద్రి (రహమతుల్లాఅలై) గంధం ఊర్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్. దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ &ప్రముఖ న్యాయ వాది గాజులు ఆంజనేయులు

జన సముద్రం న్యూస్. జనవరి. 22 నల్గొండ జిల్లా. దేవరకొండ





దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన హజరత్ సయ్యద్ సులేమాన్ షా వలి దర్గా – మరియు హజరత్ సయ్యద్ షా ఖాద్రి రహమతుల్లాఅలై గంధం ఊర్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. దేవరకొండ.బిఆర్ఎస్.నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం ఉర్సు కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు. బి ఆర్ ఎస్.పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారీ ఎన్‌కౌంటర్ 15కు చేరిన మృతుల సంఖ్య

జనసముద్రం న్యూస్ జనవరి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్

రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య



భారీ ఎన్‌కౌంటర్15 కు చేరిన మృతుల సంఖ్య ఝూరండ్‌లోని సింగ్‌భూం జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు మవోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంజీ ఉన్నట్లు సమాచారం పతిరామ్ మాంజీపై రూ 5 కోట్ల రివార్డు ఉంది.

## రానున్న ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురాలి



ఆమనగల్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమనగల్ పట్టణంపై మళ్లీ తప్పకుండా బీజేపీ జెండా ఎగరాల్సిందేనని స్పష్టమైన పిలుపునిచ్చారు.

పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలంటే బీజేపీ విజయం తప్పనిసరిగా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తల వరకు అందరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలను భద్రంగా బాధ్యతతో నడపాలి

జనసముద్రం న్యూస్ జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య



వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎస్పీ మహేష్ బీ గితే

తిప్పపూర్ బస్ స్టాండ్ నుండి కోరుట్ల బస్ స్టాండ్ వరకు స్వయంగా ఆటో నడిపిన విప్

ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు జాతీయ రహదారి మాసోత్సవాల సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్దం చేసిన బెలూన్లను శాంతి కపోతాలను ఎగురవేసారు రోడ్డు భద్రతకు సంబంధించిన స్టికర్లను వాహనాలకు అతికించారు అనంతరం తిప్పాపూర్ బస్ స్టాండ్ కోరుట్ల బస్ స్టాండ్ వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా ఆటో నడుపుతూ వెళ్లారు.

## జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శికి పరామర్శ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 22



మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఉండగా విషయం తెలుసుకున్న నర్సింహులపేట మండల పద్మశాలి సంఘం వారు గురువారం గార్ల గ్రామంలోని వారి ఇంటి వద్ద ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ..ఐక్యతతో ముందుకు సాగాలని సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ఒకరికి ఒకరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్,నర్సింహులపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్,జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్,బాల్న్ శ్రీనివాస్,కూరపాటి శ్రీనివాస్,పెండెం యాదగిరి,వెన్నం వెంకన్న,శ్యామల కుమార్ తదితరులు ఉన్నారు.

## మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అశోక్ నియామకం

జనసముద్రంన్యూస్: లక్షట్టిపేట:జనవరి 22:



మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ (మా )ఉత్తర తెలంగాణ నూతన అధ్యక్షులుగా లక్షట్టిపేటకు చెందిన న్యాయవాది కూడేల్లి అశోక్ ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 21న ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కోర్ట్ కు వచ్చినప్పుడు ఈ నియామకపత్రం అశోక్ కు అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది అశోక్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ పరిధిలోని మాదిగ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అదేవిధంగా సంక్షమానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# డ్వాక్రా మహిళ సహకార సంఘాలకు 5.90 కోట్లు ..

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. .



షాద్ నగర్: నియోజకవర్గంలో డ్వాక్రా మహిళల అభ్యున్నతికి కట్టుబడి కృషి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం డ్వాక్రా మహిళా సహకార సంఘాలకు 59 నూతన భవనాల మంజూరును ప్రకటిస్తూ మీడియా సమావేశంలో మాట్లాడారు. రూ.5.90 కోట్లతో ఏప్రిల్ వరకు ఈ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.మండలాల వారీగా భవనాలుచౌదరిగుడా మండలం: 22 భవనాలు. ఫరూక్‌నగర్ మండలం: 17 భవనాలు కేశంపేట మండలం: 11 భవనాలు కొందుర్గు మండలం: 9 భవనాలు చౌదరిగుడా, ఫరూక్‌నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. సంబంధిత శాఖ మంత్రి సీతక్క చొరవలతో ఈ భవనాల మంజూరు సాధ్యమైందని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో మరో రూ.2 కోట్లతో భవనాలు మంజూరయ్యాయి. తన రాజీయ కార్యకాలంలో మొత్తం 70 డ్వాక్రా భవనాలు (రూ.8 కోట్లు) మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక సాధికారతకు అనేక పథకాలు అమలవుతున్నాయని, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పి అంచలా అభ్యున్నతి సాధించాలని సూచించారు."కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేన్నయ్య, అగ్గనూరు బస్వం, సర్వర్ పాషా, పురుషోత్తం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు....

# రాయికల్‌లో 'నైస్ ఫౌండేషన్ణ ఉచిత వైద్య శిబిరాలు

- పేదలకు అండగా పద్మనాభ రెడ్డి సేవా కార్యక్రమాలు
- బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ





గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలనే సంకల్పంతో నైస్ ఫౌండేషన్ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఫౌండేషన్ అధినేత పద్మనాభ రెడ్డి నేతృత్వంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

ఈ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం తిమ్మాజిపల్లి తండా. పెద్ద చిల్కమర్రి. గ్రామాలలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలకు గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా బీపీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిపై తగు సూచనలు చేశారు.

కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు ఫౌండేషన్ తరపున ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది శిరీష (+ణూ), నందిని, మంజుల తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో, ఇంటి వద్దకే వచ్చి ఉచితంగా సేవలు అందిస్తున్న సిబ్బందిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

నైస్ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని, ముఖ్యంగా వృద్ధులకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇది ఒక వరం లాంటిదని స్థానికులు కొనియాడారు. మానవత్వంతో ముందుకు వచ్చి ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్న పద్మనాభ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు....

# ఇసుక కోసం ప్రాణాలు తీస్తారా...?

- సామాన్యుల ప్రాణాలతో ఇసుక ర్యాంపుల కోలాటం
- విజయనగరం ఇసుక ర్యాంపులో అన్నీ అక్రమాలే
- నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులు
- ఇసుక అక్రమాలపై ఉద్యమిస్తాం
- ఇసుక ర్యాంపుల్లో అనుమానాస్పద మరణాలు
- జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి
- రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షరాలు పూనెం సరోజ



మణుగూరులో ఇసుక అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని..నిబంధనలను విరుద్ధంగా ఇసుక ర్యాంపులు నడుస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షరాలు పూనెం సరోజ ఆరోపించారు.గురువారం రేణుక అక్షర మహిళా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇఫ్టు,బిసి సంఘశీ నాయకులు ఆర్.మధుసూదన్ రెడ్డి,సోమేశ్వర గౌడ్ లతో కలిసి మాట్లాడారు. ఇటీవల మండలశీలోని విజయనగరం ఇసుక ర్యాంపులో జేసిబి డ్రైవర్ మృతి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సరోజ అన్నారు.అక్కడి కాంట్రాక్టర్ అక్రమంగా కోట్లాది రూపాయలను దండుకుంటూ..సొసైటీ సభ్యులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా సహజంగా ఏర్పడిన వాగులను, వంకలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు జాడ లేరన్నారు.ఈ బడా కాంట్రాక్టర్ అక్రమాలు అంతులేకుండా పోతున్నాయని..సంబంధిత శాఖల జిల్లా అధికారులు విజయనగరం ఇసుక ర్యాంపును ప్రధాన రహదారి దగ్గరనుండి గుర్రపేటవాగు మీదుగా ఇసుక డంపింగ్ చేసే వరకు క్షణ్ణంగా తనిఖీలు చేస్తే ఆయన అక్రమాలు అన్నీ బయటపడతాయని సరోజ అన్నారు.అనంతరం మధుసూదన్ రెడ్డి,సోమేశ్వర రావులు మాట్లాడుతూ ఇసుక అక్రమాలను వెలికితీస్తున్న రేణుకా అక్షర మహిళా మండలికి మద్దతుగా ఉంటామని ఇకనుండి భవిష్యత్తులో ఇసుక అక్రమాలపై అందరినీ కలుపుకుని దశాలవారీ ఉద్యమాలు చేస్తామన్నారు.ఇసుక అక్రమాలపై,ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన డ్రైవర్ మరణంపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ,డీఎస్పీ తో పాటు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు సరోజ తెలిపారు.

ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు సీనియర్ నాయకురాలు ఎండీ షబనా, కోరి శ్యామల, మరియు రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, సౌజన్య డాకూరి బడిశా పార్వతి, కన్నాపురం శైలజా, తదితరులు పాల్గొన్నారు

# కొత్త క్షభను తెచ్చిన ఎమ్మెల్యే

- భారీ లైట్లు, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ ప్రారంభం
- అదనపు తరగతి గదులపై ప్రత్యేక దృష్టి





దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అన్యంత కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న గిరిజన విద్యార్థులు సమస్యలను పరిగణంలోకి తీసుకుని ఇటీవలే పాఠశాల ప్రాంగణంలో పూర్తి చేసిన ఆల్మోస్ట్ లైట్లను గురువారం స్థానిక అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రారంభించారు,

ఓ మాధురి నిర్మానిషంగా ఉన్న ప్రాంతంలో ఒక్కసారిగా స్పష్టమైన వెలుగు కాంతులు రావడంతో ఉపాధ్యాయులతోపాటు, విద్యార్థుల సైతం హర్షం వ్యక్తం చేశారు,

అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ,

ఐటీడీఏ నిధులు విభిన్నం చేసి పాఠశాలలోని మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తానని తెలిపారు, విద్యార్థులకు సౌకర్యవంతంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజను కూడా చేస్తున్నానని తెలిపారు,

అదేవిధంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక కోటర్ల నిర్మాణం చేపట్టామని, గిరిజన ఆదివాసి విద్యార్థులకు నిరంతరం విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను ఆకాంక్షంచారు,

అదేవిధంగా ప్రస్తుత మాసంలో చలి తీవ్రంగా ఉండటంతో ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం అందుకుంటున్న ప్రతి ఒక్క విద్యార్థినిలకు ఒక్కొక్క చలి కోటును అందజేశారు,

ఆనందంలో ఉపాధ్యాయులు

ఎంతో కీలకమైన పరిస్థితుల్లో అంకంపాలెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయిని నాగమణి, అలాగే ఉపాధ్యాయుల బృందం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,

త్వరగాతిన అత్యుత్తమైన విద్యుత్ దీపాలను ప్రారంభించి, ఓవైపు ఉపాధ్యాయులకు క్వార్టర్లు, విద్యార్థులకు అదనపు తరగతు గదులు పనులు ప్రారంభించడంతో ఉపాధ్యాయుల ఆనందానికి అంతులేని రీతిలో స్పష్టమవుతుంది,

### హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

తరగతి గదిలో సమయపాలన పాటిస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపి, హాస్టల్లో ఉన్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడానికి ప్రత్యేక పాత్ర వహించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు, క్రమశిక్షణ కు, ఆటపాటల్లోనూ శ్రద్ధ తీసుకుంటున్న, ఉపాధ్యాయుని నాగమణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,

అదనపు తరగదు గదులు, ఉపాధ్యాయుల క్వార్టర్స్, హైమాస్ట్ లైట్లు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు కార్యాలయం భవనాన్ని త్వరగా నిర్మించాలి





వార్డు కార్యాలయం భవనాన్ని త్వరగా నిర్మించాలి : అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయాలి : అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు

సికింద్రాబాద్ : నామాలగుండు ప్రాంతంలో నిర్మిస్తున్న జీ. హెచ్. ఏం. సి. కొత్త వార్డు కార్యాలయం భవన సముదాయాన్ని త్వరగా నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీ. హెచ్. ఏం. సి. అధికారులతో కలిసి వార్డు కార్యాలయం నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు.రూ.2. కోట్ల ఖర్చుతో చేపడుతున్న ఈ కార్యాలయం నిర్మాణం పనుల్లో జాప్యం తగదని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.కార్పొరేటర్ సామల హేమ, బిఆర్ఎస్ సీనియర్ లీడర్ జి.చంద్రశేఖర్, మారిపల్లి రవి, సాహిద్ సద్దాం, రాజేష్, జాంగిర్ భాయ్, అజ్గర్ అలీ, జియా బాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వర్ణ లత, డీ ఈ మాధవి, అధికారులు పాల్గొన్నారు.కార్డుల పురోగతి

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులైన వారికి త్వరిత గతిన రేషన్ కార్డులు జారీ చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ పౌర సరఫరాల అధికారి చాముండేశ్వరి, అధికారులతో కలిసి పౌర సరఫరాల విభాగం కార్యకలాపాలను సీతాఫలమండీ కార్యాలయంలో సమీక్షంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ పౌర సరఫరాల విభాగం సేవలు ప్రజలకు అందుబాటులో నిలపాలని సూచించారు. తమ కార్యాలయానికి కొత్త భవనశీ ఏర్పాటులో సహకరించాలని అధికారులు కోరారు.

## భారీ వర్షాలతో నీట మునిగిన కారు.. బీమా కంపెనీ పరిహారం చెల్లించాల్సిందే: కమిషన్ తీర్పు



హైదరాబాద్: ఇన్సూరెన్స్ సంస్థపై నమోదైన కేసులో రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ గురువారం కీలక తీర్పు వెలువరించింది. భారీ వర్షాల వల్ల టాటా నెక్సాన్ ఈవీ కారు బ్యాటరీ దెబ్బతిన్న ఘటనలో బీమా క్లెయిమ్ తిరస్కరించడం సేవాలోపమేనని, బ్యాటరీ రిప్లేస్‌మెంట్ ఖర్చు రూ.7.07లక్షలతో పాటు ఇతర మొత్తాలు చెల్లించాలని ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశించింది. దిల్‌సుఖ్‌నగర్‌లోని సీబీఎస్ ఏజెన్సీస్ (పార్టనర్‌షిప్ ఫర్మ్) ఈవీ నెక్సాన్ ఎక్స్‌జెడ్ ప్లస్ డార్క్ ఎడిషన్ ఎలక్ట్రిక్ కారును 2022 ఫిబ్రవరి 10 నుంచి వాడుతోంది. ఈ కారుకు ఏప్రిల్ 2023లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ కార్ స్టాండ్‌లోన్ ఓన్ డ్యామేజ్ పాలసీ తీసుకున్నారు. ఇన్సూరెన్స్ మొత్తం రూ.13.84 లక్షలు. ఏప్రిల్ చివరి వారంలో భారీ వర్షాల వల్ల ఇంటి వద్ద పార్కింగ్‌లో ఉన్న కారు నీట మునిగి దెబ్బతినడంతో మే 4, 2023న తేజస్వీ ఆటోమొబైల్స్ అధీకృత సర్వీస్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఏబీఎస్ కంట్రోలర్ రిప్లేస్‌మెంట్‌కు రూ.20వేలు, బ్యాటరీ ప్యాక్‌లో నీరు లోపలికి వెళ్లడంతో మొత్తం బ్యాటరీ మార్చడానికి రూ.7,07,589.75 ఖర్చవుతుందని ఎస్టిమేషన్ ఇచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీకి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నా సర్వేయర్ సరిగా అసెస్‌మెంట్ చేయకుండా 'డ్యామేజ్‌లు యాక్సిడెంట్ కారణాలతో సరిపోలడం లేదు' అని జులై 31, 2023న క్లెయిమ్‌ను తిరస్కరించారు. ఫిర్యాది.. ఐఆర్‌డీఏ గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా లాభం లేకపోయింది. సీబీఎస్ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్టనర్ సంతోష్ దయానంద్ 2023 డిసెంబర్ 28న రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. బ్యాటరీ, ఏబీఎస్, పార్కింగ్ ఛార్జీలు, హైర్ కారు ఖర్చులు, వ్యాపార నష్టం, మానసిక ఇబ్బందిని పరిగణనలోకి తీసుకుని రూ.17లక్షలకు పైగా పరిహారం ఇచ్చేలా ఆదేశించాలని కోరారు. విచారించిన కమిషన్.. బీమా కంపెనీ పాలసీ నిబంధనల్లో వరద నీటితో నష్టానికి మినహాయింపు లేదంటూ సర్వేయర్ సరిగా అసెస్‌మెంట్ చేయకుండా నేరుగా తిరస్కరించడం సేవాలోపమేనని స్పష్టంచేసింది. పార్కింగ్ ఛార్జీలు, అద్దె కారు ఖర్చులు, వ్యాపార నష్టం వంటివి డైరీ ఎంట్రీల మీద మాత్రమే ఆధారపడి ఉండటంతో ఆధారాలు సరిగా లేవని తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. బ్యాటరీ ఖర్చు రూ.7,07,589.75కి 9 శాతం వడ్డీ (కేసు ఫైల్ అయిన రోజు నుంచి తీర్పు అమలు వరకు) చెల్లించడంతో పాటు సర్వీస్ ఛార్జీలు రూ.20వేలు, మానసిక వేదనకు పరిహారంగా రూ.50వేలు, 45 రోజుల్లో చెల్లించాలని బీమా సంస్థను ఆదేశించింది.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా సంఘ సేవకులు దుబాసి, భాస్కర్, గోపి

దౌల్తాబాద్ మండల పరిదిలోని చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన పసల చంద్రమ్మ



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు, ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు దుబాసి భాస్కర్, గోపి వారి కుటుంబాన్ని పరిమాసించి, 50 కిలోల బియ్యం 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటామని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పసి నర్సింలు, వెంగళ స్వామి, వేమ కనకరాజు, పసుల కనకరాజు, దుబాసి నవీన్, వేమ రవి వేమ రామచంద్రం పసుల శంకర్ కుమార్, నాగరాజ్, పసుల గోపి, స్వామి, రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆశల వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. రూ.2.14 కోట్లు పోగొట్టుకుని గిలగిల

హైదరాబాద్: మహిళ ప్రొఫైల్ ఫొటోతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.2.14 కోట్లు కొట్టేశారు. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కథనం ప్రకారం.. టీఎన్‌జీవో కాలనీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ (44)కు గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల ద్వారా ఓ మహిళ పరిచయమైంది. రోజూ మాట్లాడుకునే వారు. ఈ క్రమంలో తాను స్టాక్ ట్రేడింగ్ ద్వారా బాగా లాభాలు సంపాదిస్తున్నట్లు ఆ మహిళ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు చెప్పింది. అనంతరం మాయమాటలు చెప్పి, తనతో ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించింది. గతేడాది డిసెంబరు 12న తొలిసారి రూ.31.5 లక్షలు పెట్టుబడి పెట్టగా.. లాభాలు వచ్చాయి. మరిన్ని పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని చెప్పగా.. రెండోసారి రూ.42.27 లక్షలు బదిలీ చేశాడు.

# నా దృష్టిలో ఫ్యాషన్ అంటే అదే!



కొన్నిసార్లు మన అనుకున్న వ్యక్తుల నుంచి వచ్చే విమర్శల్ని ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉండాలని అంటోంది అందాల తార మాళవిక మోహనన్?. భాషతో సంబంధం లేకుండా వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తుందీ భామ. ఇటీవలే ప్రభాస్‌తో కలిసి 'రాజాసాబ్'తో ప్రేక్షకుల్ని పలకరించిన ఈమె.. త్వరలో 'సర్దార్ 2'తో సందడి చేయడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక.. చిత్రపరిశ్రమలో తన కెరీర్ తొలినాళ్లు, ఫ్యాషన్ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"నేను చాలా అదృష్టవంతురాల్ని. ఎందుకంటే వివిధ జానర్లు, పలు పరిశ్రమల్లోని అగ్రహీరోలు, ఉత్తమ దర్శకులతో పనిచేసే అవకాశం లభిస్తోంది. ఇటీవలే మోహన్‌లాల్‌తో కలిసి 'హృదయపూర్వం' అనే సినిమా చేశా. ఆ తర్వాత ప్రభాస్‌తో 'రాజాసాబ్'లో పనిచేయడం పూర్తిగా భిన్నమైన అనుభవం. తమిళంలో ధనుష్, రజనీకాంత్ తదితరులతో పనిచేశా. పలు భాషలు మాట్లాడతాను. ఇది నటిగా నాకు గొప్ప సమయమని భావిస్తున్నా. ఎందుకంటే ఓటీటీ, సోషల్ మీడియా పెరుగుదల కారణంగా పరిశ్రమల మధ్య సరిహద్దులు పూర్తిగా తగ్గిపోయాయి. మీరు ఎక్కడైనా సినిమా చేయవచ్చు. అది మంచి చిత్రమయితే ప్రచారం లేకపోయిన ప్రేక్షకులకు చేరుతుంది. పాన్ ఇండియా స్థాయిలో ఆడుతుంది. అందుకే ఇకపై ఒకే పరిశ్రమకు పరిమితం కావాలనుకోవట్లేదు. నాకు విభిన్న సంస్కృతులలో పనిచేయడమంటే ఆసక్తి".

### ఒకే శైలికి పరిమితం కాను

"చిన్నప్పటి నుంచే క్రీడలలో చాలా చురుకుగా ఉండేదాన్ని. అథ్లెట్?ని నేను. అందుకేనేమో నా శరీరం ఏ పనికైనా సులభంగా అలవాటు పడుతుంది. కొందరు కేవలం పేరు కోసమే ఏదైనా ఫ్యాషన్ లేదా ట్రెండ్‌ను అనుసరించడానికి ప్రయత్నిస్తారు. కానీ అలా చేస్తే దీర్ఘకాలం దాన్ని కొనసాగించలేరనేది నా అభిప్రాయం. ఇక ఫ్యాషన్ విషయానికొస్తే.. ఒకే శైలికి పరిమితం కాను. ఇండియా లాంటి గొప్ప దేశంలో పెరిగినప్పుడు రకరకాల దుస్తులను చూస్తాం. నేను చిన్నప్పటి నుంచి మా అమ్మ చేనేత చీరలు కట్టుకోవడం చూస్తూ పెరిగాను. నా దృష్టిలో ఫ్యాషన్ అంటే చీరలు కట్టుకొని నుదుటిపై ఎర్రటి బొట్టు.. కళ్లకు కాటుక, పువ్వులు పెట్టుకోవడమే. మన సంస్కృతికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తా".

### వీలైనంత వైవిధ్యం

"నేను ముంబయిలో ఎక్కువగా బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగా. మా ఇంట్లో కూడా సినిమా వాతావరణమే ఉంటుంది. మాది మలయాళీ ఫ్యామిలీ కాబట్టి.. ఆ సినిమాలు కూడా నాకు దగ్గరే. అందుకేనేమో నటిగా వివిధ జానర్లలో నటించడాన్ని ఆస్వాదిస్తా. నేను ఎంచుకునే పాత్రలు, పనిచేసే దర్శకుల విషయంలో వీలైనంత వైవిధ్యం ఉండేలా ప్రయత్నిస్తా. అందుకే నా సినిమాలన్నీ ఒకదానికొకటి పూర్తిగా భిన్నంగా ఉంటాయి".

### వాళ్లను లెక్కచేయను

"నటీనటులుగా కెరీర్ ప్రారంభించినప్పుడు ఇక్కడ ఎదుర్కోబోయే వాటికి ముందుగానే సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే ఇది బహిరంగ వృత్తి. ప్రతి ఒక్కరూ మీ రూపం నుంచి నటన, మాట్లాడడం, నడిచే విధానం వరకూ ఇలా ఏ విషయం గురించైనా మాట్లాడొచ్చని అనుకుంటారు. ఇక్కడ



అందరికీ తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉందని భావిస్తారు. రోజులు గడుస్తున్న కొద్దీ దీనికి అలవాటు పడి.. విమర్శలను పట్టించుకోకుండా ఉంటారు. వీటన్నింటికీ సిద్ధంగా ఉంటేనే చిత్రపరిశ్రమలో ఎదుగుతాం. కారణం లేకుండా ట్రోలింగ్? చేసే వాళ్లను కూడా లెక్కచేయను. అలాగే సినిమాలతో సంబంధం లేకుండా నాకు ఇష్టమైన పనులు.. అంటే ప్రయాణం చేయడం, ఫొటోగ్రఫీ లాంటి వాటి కోసం సమయం కేటాయిస్తాను".

## ఆసక్తికర కథాంశంతో 'కానిస్టేబుల్ కనకం: చాప్టర్3'.. ఈసారి థియేటర్స్‌లో..



సాధారణ క్రైమ్ థ్రిల్లర్ గా ఈటీవీ విన్‌లో వచ్చి ప్రేక్షకులను విశేషంగా అలరించిన వెబ్‌సిరీస్ 'కానిస్టేబుల్ కనకం' వర్ష బొల్లమ్మ, మేఘ లేఖ, రాజీవ్ కనకాల తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌కు ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. దానికి కొనసాగింపుగా ఇటీవల విడుదలైన 'సీజన్2' తొలి భాగాన్ని మించి ట్విస్ట్?లతో మెప్పించింది. ఇప్పుడు ఈ రెండింటికీ మించి థ్రిల్ పంచడానికి మరోసారి సిద్ధమవుతోంది. అయితే, ఈసారి ఓటీటీలో మాత్రం కాదండోయ్?. 'కానిస్టేబుల్ కనకం: కాల్ ఘాట్ – చాప్టర్3' పేరుతో మూవీగా థియేటర్స్‌లో విడుదల కానుంది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం స్పెషల్ గ్లింప్స్‌ను పంచుకుంది.'ఈ విశాలమైన ప్రకృతిలో అడుగడుగునా భగవంతుడి ఆనవాళ్లు ఉంటాయి. వెతికే వాళ్లు చాలా మంది. కానీ, చూసేవాళ్లు కొంతమంది.. ఆమె అడుగు పడిన నేల మామూలు నేల కాదు. గుండె చప్పుడుని సైతం బంధించే నరరూప రాక్షసులు సంచరించే చోటు.. 'కాల్ ఘాట్" అంటూ విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వెబ్‌సిరీస్‌కు మించి భారీ హంగులతో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. పూరి జగన్నాథుడి నేపథ్యం కూడా సినిమాలో చేర్చారు. మరి ఈసారి కానిస్టేబుల్ కనకానికి ఎదురైన పరిస్థితులు ఏంటి వాటిని ఆమె ఎలా పరిష్కరించారు అన్నది సినిమాలో చూసి తెలుసుకోవాల్సిందే.

## మొన్న 'ధురంధర్'.. ఇప్పుడు 'బోర్డర్ 2'.. ఆ దేశాల్లో నిషేధం!

సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' . జనవరి 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని



థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది.

'మన శంకరవరప్రసాద్ గారు'.. వెంకటేశ్ రెమ్యునరేషన్‌పై స్పందించిన నిర్మాత 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్–పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్'. 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్ గా రూపొందింది 'బోర్డర్ 2). సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## సీనియర్ గాయని ఎస్.జానకి ఇంట విషాదం

ప్రముఖ గాయని ఎస్.జానకి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆమె ఏకైక కుమారుడు మురళీకృష్ణ (65) ఈరోజు ఉదయం కన్నుమూశారు. మురళీకృష్ణ మరణం తనను షాక్‌కు గురిచేసిందని సింగర్ చిత్ర ఫేస్‌బుక్ వేదికగా విచారం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. భరతనాట్యంలో ప్రావీణ్యం ఉన్న ఆయన తెలుగు, మలయాళ సినిమాల్లో నటించారు. 'వినాయకుడు', 'మల్లెపువ్వు' వంటి చిత్రాల్లో కనిపించారు. 'కూలింగ్ గ్లాస్' అనే మలయాళ సినిమాకు రచయితగానూ వర్క్ చేశారు. గతంలో జానకి ఆరోగ్యంపై మీడియాలో వార్తలు వచ్చినప్పుడు మురళీకృష్ణ వాటిని ఖండించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## చెప్పిన సమయానికే



విడుదల విషయంలో ఈసారి వాయిదాలేమీ ఉండవనే సంకేతాల్నిచ్చింది 'వారణాసి' బృందం. ముందు ప్రకటించినట్టుగానే 2027లోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు బుధవారం సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. మహేశ్‌బాబు కథానాయకుడిగా, ఎస్?.ఎస్?.రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. కె.ఎల్?.నారాయణ, ఎస్?.ఎస్?.కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రని పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా పనులు ప్రణాళిక మేరకు పక్కాగా సాగుతున్నట్టు తెలుస్తోంది. భారీ హంగులు, అత్యున్నతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందే రాజమౌళి సినిమాలు అనుకున్న సమయానికి విడుదల కావు. ఈసారి మాత్రం అలా జరగకుండా పక్కాగా 2027లో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ స్థాయిలో 'వారణాసి' చిత్రం రూపొందుతోంది.

## గాయనిగా రవీనా టాండన్ కుమార్తె

'శ్రీనివాస మంగాపురం' సినిమాతో త్వరలో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించడానికి సిద్ధమవుతోంది రవీనా టాండన్ కుమార్తె, యువకథానాయిక రషా థడానీ. ఇప్పుడామె గాయనిగా మరో కొత్త పాత్రలోకి అడుగుపెట్టింది. రషా, 'ముంజ్య' ఫేమ్ అభయ్ వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'లైకే లైకా'. ఈ రొమాంటిక్ కామెడీ డ్రామాకు సౌరభ్ గుప్తా దర్శకత్వం వహిస్తున్నారు. "ప్రేమ.. నమ్మకం.. బాధ" అంటూ ఇటీవలే విడుదలైన పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి 'చాప్ తిలక్' అంటూ సాగే పాటను ఇటీవల విడుదల చేసింది చిత్రబృందం. ఈ గీతాన్ని రషానే స్వయంగా ఆలపించడం విశేషం. ఈ ప్రేమకథా చిత్రం ఈ వేసవిలో విడుదల కానున్నట్లు ఇటీవలే చిత్ర వర్గాలు ప్రకటించాయి. భావన తల్వార్, రాఘవ్ గుప్తా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం పత్రికల క్యాలెండర్ల ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ





**జనసముద్రం న్యూస్ మచిలీపట్నం ప్రతినిధి. జనవరి.22.**
కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం పత్రికల 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు.
**ఈ సందర్భంగా కలెక్టర్ డి కె బాలాజీ మాట్లాడుతూ....**
స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో స్థానిక పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్ కుమార్, గుడివాడ టైమ్స్ ఎడిటర్ బాపట్ల సుధీర్, పెన్ షాట్ జిల్లా ఇన్చార్జ్ రేమల్లి రాజేష్, జనసముద్రం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం పత్రికల క్యాలెండర్ ను ఆవిష్కరించిన డిపిఓ జె అరుణ





**జనసముద్రం న్యూస్ మచిలీపట్నం ప్రతినిధి. జనవరి.22.**
కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్. జె. అరుణ టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను కార్యాలయంలో ఆవిష్కరించారు.
క్యాలెండర్లను ఆవిష్కరించిన అనంతరం డి పి ఓ డాక్టర్. జె. అరుణ మాట్లాడుతూ...
ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో స్థానిక పత్రికల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో మీడియా సహకారం అందించాలని ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో డిపిఓ కార్యాలయం ఏవో సీతారామయ్య, బాపట్ల సుధీర్, బాపట్ల కిరణ్ కుమార్, రేమల్లి రాజేష్, ఆకుల నాగ సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్వడం గ్రామంలో వికాసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్ర ధాన కార్యదర్శి కోమటి సుధాకరరావు.





**మైలవరం జనవరి 22: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం .వెల్వడం గ్రామం,మైలవరం నియోజకవర్గం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ . ఆదేశానుసారం గురువారం వెల్వడం గ్రామంలో గ్రామ ఎఫ్.ఏ . వరగల రాజా . అధ్వర్యలో వికాసిత్ భారత్ ,జి రామ్ జి .
పథకాన్ని కొబ్బరి కాయ కోటి లాంఛనంగా ప్రారంభించిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మైలవరం నియోజకవర్గం మాజీ ఇంచార్జి కోమటి సుధాకరరావు.
ఈ పథకాన్ని ఉద్దేశించి సుధాకరరావు గారు
మాట్లాడుతూ గతంలో ఉన్న 100 రోజులు బదులు అదనంగా 25 ఎక్కువ పని దినాలు కల్పిస్తున్నారు మరియు గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు కూడా ఈ పథకం ద్వారా కల్పిస్తారు అని తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి కుటుంబ సభ్యులు మరియు ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ బ్రహ్మయ్య





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,జనవరి22:**
మలకాటుపల్లి, నందనగర్, జడ్పీహెచ్ఎస్ రాచపల్లి పాఠశాలలను గురువారం ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి 2 డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య పరిశీలించారు. ప్రాథమిక తరగతులలో ఆంగ్ల పరిజ్ఞానం, మాతృభాష తెలుగు నందు పఠనా నైపుణ్యాలను పరిశీలించారు. రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక నందు జీవశాస్త్ర పాఠ్యాంశాన్ని పరిశీలించారు. మార్చిలో నిర్వహించుచున్న ఉత్తమ ఫలితాల సాధనకు తగు సూచనలు సలహాలను అందజేశారు. ప్రభుత్వం వారి విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లిలో పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను ఆకర్షనీయంగా తయారు చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మార్గదర్శకాలు అందజేశారు.

## అదినారాయణ ఆకస్మిక మృతి అత్యంత బాధాకరం జడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కర్ రెడ్డి.

**(మైలవరం) జనవరి 22: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా ,రెడ్డిగూడెం, మండలం మద్దులపర్వ శివారు కొత్త మద్దుల పర్వ గ్రామానికి చెందిన గొరిపర్తి ఆదినారాయణ గుండె పోటు తోఆకస్మికంగాచనిపోయారు.



విషయం తెలుసుకొని వారి పార్ధివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ,తెలిపిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర రెడ్డి, మరియు పాలంకి సురేష్ రెడ్డి , తోటకూర రవిబాబు , పాలంకి సంజీవరెడ్డి ,పాలంకి రమణారెడ్డి ,మిద్దె సుదీర్ (చిన్నబాయి), గంట శేఖర్ పార్టీ కార్యకర్తలు , గ్రామ ప్రముఖులు, పాల్గొని నివాళులు అర్పించినారు..

## నేడే కుందుర్పిలో లక్ష్మీ శ్రీ వారి బ్రహ్మరథోత్సవం







**- వేడిన భక్తులకు వరాలిచ్చే... లక్ష్మి వెంకటేశ్వరుడు.**
**- విష్ణు రూపంలో ప్రత్యక్షమై రాక్షసిని సంహరించిన వెంకటేశ్వరుడు.**
**- రాక్షసి సంహారానికి ప్రతి రూపమే శ్రీవారి ఆలయం నిర్మితం.**
**- శివుని పాణివట్టంపై వెలిసిన త్రిమూర్తులులా శ్రీవారు.**
**- కోనేటి నాయుడు సతీమణి ఇలవేల్పులే ఈ ఇలయం.**
**- 800-1300 ఏళ్ల క్రితం ఆలయం నిర్మించారు.**
**- మహా విష్ణు రూపంలో లక్ష్మీ వెంకటేశ్వర.**
**- 19న నుంచే లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..**

**కుందుర్పి, జనవరి, 22,, జనసముద్రం న్యూస్ :**
నేడు కుందుర్పిలో శుక్రవారం కుందుర్పి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలులో భాగంగానే శ్రీవారు బ్రహ్మ రథోత్సవం జరుగుతుంది. ఈ క్రమంలోనే సకల జనుల హృదయాలలో నెలకొన్న సర్వఅంతర్యామి లక్ష్మీ వెంకటేశ్వరుని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని వేడుకొనచనచో వేడిన వరాలిచ్చే లక్ష్మీ వెంకటేశ్వరునిగా వెరిజల్లుతున్నాడని అనడంలో ఎలాంటి అతిశక్తి లేదు. స్వామివారు భక్తులు వేడిన కోరికలు అన్ని తీర్చే లక్ష్మి వెంకటేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడు. మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అతి ప్రాచీన సుందరమైన ఆలయం వెలిసింది. ఈ ఆలయం మూడు ప్రాకారాలుతో వెలసినది. కలియుగ లక్ష్మీ వెంకటేశ్వరుడు కుందుర్పి ఇక్కడ మహా విష్ణువు రూపంలో దక్షిణ భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా భిన్నంగా వెలిశాడు. శివుడు పాణివట్టం పైన నల్లటి రాతితో భూదేవి, శ్రీదేవి, సమేత వెంకటేశ్వర్లు ఏకశిలా రాతితో పది అడుగుల నిలువ ఎత్తు శ్రీవారు లు ముగ్గురు కలసి మూలవిరాట్ విగ్రహాలు చూపర్లను విశేషంగా అలరించుకొనేలా కట్టే పడేసాలా అలనాడు చిత్రకారులు చాలా అద్భుతంగా విగ్రహాలను చెక్కడం గొప్ప విషయం. ఈ ఆలయంలో కొలువు దీరిన స్వామి వారికి అర్చకుడు సుబ్రహ్మణ్యం నిత్య పూజలు, అఖండ దీపారాధన కార్యక్రమాలును జరుగు తున్నాయి. ముందుగా స్వామి వారు ముఖద్వారంకు వైష్ణవ పాలకులు దర్శనం ఇస్తారు. ఈ ఆలయం ఘన చరిత్ర ప్రాశస్త్యం లోకి వెళితే. పాళ్లేగాళ్ళసంస్థాన పరిపాలనలో కోనేటి నాయుడు ఇంటిల్లిపాది ఇలవేల్పులగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విరజల్లినాడు. అనంతపురం జిల్లాలోని 90 కిలోమీటర్ల దూరంలో మండల కేంద్రమైన కుందుర్పిలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తూర్పు ద్వారంతో శ్రీ వారు కొలువు దీరేలా వెలిసింది. ఈ క్రమంలోనే గత 1300లు సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల పాలనలోనే కోనేటి నాయుడు అనే పాల్లె గాడు హయామంలో ఆయన ఇంటిల్లిపాది ఇలవేల్పులైనా లక్ష్మీ వెంకటేశ్వర భూదేవి శ్రీదేవి పది అడుగుల ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి దేవాలయం నిర్మితం చేసినట్టు చరిత్ర ద్వారా తెలుస్తుంది. దాదాపు 800 సంవత్సరాల క్రితం దేవాలయం వెలిసిన ప్రాంతం ఆనాడు కారడివిగా ఉండేది ఈ దేవాలయం స్థలం. ఇక్కడ రాక్షసి సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు ఆనాడు. ఇలాంటి తరుణంలో మహావిష్ణువు రూపంలో వెంకటేశ్వరుడు ఇక్కడ ప్రత్యక్షమై రాక్షసిని సంహరించాడు. ఆ స్థలంలోనే రాక్షసుడిని సంహారానికి ప్రతిరూపంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించారని గ్రామ పెద్దల ద్వారా సమాచారం. కోనేటి నాయుడు పాలనలో కోట చెన్నకేశవ, కోట లక్ష్మీనరసింహ, కోట చెన్నకేశవ, కోదండ రామస్వామి, చిన్న కొండలో వెలిసిన చెన్నకేశవ, వీరభద్ర స్వామి అతి పురాతన దేవాలయాలు వెలిశాయి. ఈ దేవాలయముకు ఎదురుగా 50 అడుగుల ధ్వజస్తంభం ఆలయానికి ఎదురుగా ఉప ఆలయంలో గరుకుమంతుని విగ్రహ ప్రతిష్ట చేశారు. జోడు ఏనుగులు ఫోటి పడుతున్నట్టు ,మెసలి , చేప, నాగసర్పాలు ,పడగ విప్పి నిలిచినట్టు పులి, శంఖు, చక్రాలు, ఆలయంలో నాలుదిశలులో శిల్పాలు చూపులుకు దర్శనం ఇస్తువున్నాయి. ఆలయ శిఖరం గోపురం చూపరులును చూడముచ్చటగా కనిపిస్తుంది ఈ దేవాలయాన్ని కళాఖండాలు వుట్టి పడేవిధంగా అత్యంత సుందరంగా ఆనాడే నిర్మించడం విశేషం. వైష్ణవ మతాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే నిర్మించినట్టు ఈ ఆలయం తెలుస్తుంది. కోనేటి నాయుడు సతీమణి రాముడు లక్ష్మణుడు సీత పంచలోహ విగ్రహాలను దేశంలో మరెక్కడ లేని విధంగా కళాత్మకంగా ఉట్టిపడే విధంగా శిల్పాలను ఐదు సెట్లు విగ్రహాలను తయారు చేసినట్టు సమాచారం. అయితే ఈ విగ్రహాలు దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఈ విగ్రహాలు. దేశంలో ఇంగ్లాండ్, కర్ణాటకలోని చిక్బల్లాపూర్, ఏపీలోని పెనుగొండ, కళ్యాణదుర్గం, కుందుర్పి గ్రామ పట్టణాలకు చేరవేసినట్టు సమాచారం తెలుస్తుంది. ప్రతి ఏటా మాఘ మాసం పంచమి రోజున వారం రోజులపాటు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవపీతంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 19 నుండి 25 వరకు బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేసినట్టు నిర్వాహకులు గ్రామ సర్పంచ్, మారితేశ్వరి, ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ రథోత్సవం గతంలో రాత్రి వేళలో లాగుతుండగా ఈ మధ్యలో పగటివేలలో లాగడం, మళ్ళీ ఇప్పుడు రాత్రి వేళలో అశేష ప్రజల మధ్య జరగడం కొనసాగుతుంది. ఆనాడు పూజలకు పునస్కారాలకు నోచుకోలేక అనేక దేవాలయాలు పురాతనమైనవి. ఇక్కడ వీటిని జీర్నార్ధణ కోసం అప్పటి రెవిన్యూ శాఖ మంత్రి రఘువీరారెడ్డి, గీతారెడ్డిలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ,64 లక్షల నిధులు మంజూరు చేసి ఆలయాలు అభివృద్ధికి దోహదపడేలా తీర్చిదిద్దారు. వైఎస్ఆర్సిపి నాయకులు ఆలయ ధర్మకర్త శక్తివంచన లేకుండా విది నిర్వహణలో ఆలయ అభివృద్ధికి సత్యనారాయణ శాస్త్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి చొరువతో, ఈ దేవాలయ ప్రాంగణంలో రూ,20 లక్షల వ్యయంను వెచ్చించి రెండు కమిటీ హాల్ను నిర్మించారు. ఇప్పుడిప్పుడే అపార ఘన చరిత్ర ఉండి పురాతన ఆలయంలు నిరాధారణకు గురైన దేవాలయాల్లో మహర్దశ తిరిగేలా అభివృద్ధి వైపు అడుగులు వేసి ఆధునిక యుగానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి దిశలో ముందుకు పయనిస్తుంది. ఆంధ్ర కర్ణాటక ప్రజలు ఆర్థిక వితరణతో రూ, 75 లక్షల వ్యయంతో నూతన రథోత్సవాన్ని 2007 సంవత్సరంలో గ్రామస్తులు అధ్యయనంలో ఏర్పాటు చేయడం హర్షించ, అభినందించదగ్గ విషయం. పెనుగొండ గ్రామ వాసైన కె, లక్ష్మీదేవి నారాయణప్ప వారి ఇంటి ఇలవేల్పులైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని ఒక కోరికను తీరాలని సంకల్పించి మొక్కుకున్నారు. ఈ క్రమంలోనే స్వామివారు తన కోరికను తీర్చినందుకు ఆ కృతజ్ఞతతో స్వామివారికి రూ,4,00,000లు రూ,లును ఆర్థిక వితరణ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సొమ్ము తోనే వీరి మెక్కలుతో 20అడుగులు ఎత్తున కల ఆలయం మఖద్వారంను ప్రధాన ఇనుప తలుపులును అత్యంత సుందరంగా నిర్మించడం విశేషం. కర్ణాటకలోని బొమ్మేపల్లి వాసి ఆర్థిక వితరణతో స్వామి ధ్వజస్తంభం పంచలోహంతో తయారు చేయించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. 2025లో ప్రభుత్వం కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని, సురేంద్రబాబు వారి, ఆధ్వర్యంలో రూ,5,00,000లుతో అదేవిధంగా ఆలయంలో సిసి,రోడ్డును వేసి ఆలయంను సర్వాంగ సుందరంగా అభివృద్ధి తీర్చిదిద్దారు. భక్తులు చూపర్లను శ్రీ వారి ముఖ ద్వారం ప్రవేశంకు స్వాగతం పలికేలా ముఖాద్వారంను విశేషంగా ఆకట్టుకుంది. ఇలాంటి తేరు జిల్లాలోనే మరెక్కడ లేదు మరి. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నాలుమూల నుండే కాక కర్ణాటకలోని వివిధ పట్టణాల నుండి కొలువుదీరిన లక్ష్మీ వెంకటేశ్వరని ఆరాధించడానికి విరివిగా విశేష జనం విచ్చేస్తున్నారు. ఏది ఏమైనా అపార గన చరిత్ర కల లక్ష్మీ వెంకటేశ్వరుడు అత్యంత ఆదరణ నాడు కరవై నేడు అభివృద్ధి బాటలో నోచుకోనేల మరింత ముందుకు తీసుకెళ్లాలని మనమందరం ఆశిద్దాం.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్దించాలి.

**- గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బకొట్టే కొత్తచట్టాన్నివ్యతిరేకించండి..**
**- సిపిఎం పార్టీ మండల, కార్యదర్శి సిహెచ్ సుధాకర్.**



**(మైలవరం )జనవరి 22: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
పేదల ఉపాధి పై దెబ్బకొట్టే జి రామ్ జి. పథకాన్ని రద్దుచేసి పాత పథకాన్ని పునరుద్దించాలని సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో చంద్రగూడెం, పుల్లూరు, గ్రామాలలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ
గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు, ఇతర వృత్తుల వృత్తిదారులకు పని కల్పించి ఆకలి చావుల వివరణకు వలసలు తగ్గించడానికి తోడ్పడుతుందని 2005 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వామపక్ష పార్టీల కృషితో వచ్చింది ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా వికసిత భారత్ గ్యారంటీ రోజ్ గార్ అజీవిక్ మిషన్ (గ్రామీణ) కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చిందని, ఇది రాష్ట్రానికి భారం, కార్పొరేట్లకు లాభం చేకూరుతుందని అన్నారు, పాత పథకంలో పని గ్యారంటీ, కనీసం వంద రోజులు పని దినాలు కల్పించడం, కేంద్ర ప్రభుత్వం 90% నిధులు భరించే విధంగాను రాష్ట్రాలు 10% గానూ ఉండేది,, కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పథకంలో 60% నిధులు కేంద్ర ప్రభుత్వం, 40% రాష్ట్రాలపై భారం మోపిందని అన్నారు, గతంలో కూలి 307 రూపాయలుగా ఉండేది, ప్రస్తుతం ఇచ్చిన పథకంలో 240 తగ్గకూడదు అని నిర్ణయించింది , స్పష్టంగా ధర నిర్ణయించలేదు,
ఈ నిర్ణయంతో పేదల కడుపు కొట్టడం తప్ప మరొకటి కాదు అని అన్నారు, దీంతోపాటు వ్యవసాయ కాలంలో 60 రోజులపాటు పని దినాలు, ఉండకూడదని మార్చి నుండి జూలై మధ్యలోనే 120 రోజులు పని ఉండేలా చూడాలని నిర్ణయం చేయడం దుర్మార్గమైన చర్యని కేంద్ర ప్రభుత్వ విధానాన్ని దుయ్యపట్టారు, కేంద్ర ప్రభుత్వం లెక్క ప్రకారం రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు, అత్యధిక మంది కూలీలు, పేద రైతులు, ఈ పథకంలో 18.63% దళితులు, 17.32 గిరిజనులు అనగా 36 శాతం మంది అట్టడుగు వర్గాల పేదలు, మిగిలిన కులాలవారు మైనారిటీలు అగ్రకులాలకు చెందిన పేదలు ఈ పథకం ద్వారా ఉపాధిపొందుతున్నారు, ఇప్పటికీ మన రాష్ట్రంలో కూడా 71 లక్షల మంది జాబ్ కార్డులు ఉండగా, 7.5 లక్షల జాబ్ కార్డులు రద్దు చేశారు, గత రెండు సంవత్సరాలుగా పనిలోకి రాని వారిని వలస పోయారని కేవైసీఅనుసంధానం కాలేదనే సాకుతో జాబ్ కార్డులు రద్దు చేశారని అన్నారు, ప్రస్తుతం 55 లక్షల జాబ్ కార్డులు మాత్రమే యాక్టివ్ గా ఉన్నాయి, మన రాష్ట్రానికి వ్యవసాయ పనులు నిమిత్తం బీహార్, బెంగాల్ ,ఒరిస్సాల నుండి వలస వస్తున్నారు ఇటువంటి పరిస్థితుల్లో అదనపు పని దినాలు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాల్సింది పోయి జి రామ్ జి. పథకం పేరుతో పనులు తగ్గించడం ఏ విధంగా సరి అని ప్రశ్నించారు రామ్ పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు,
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులువజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు సిపిఎం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## యానమదల వెంకయ్యారావు మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**

తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకుడిగా చివరి శ్వాస వరకు అంకితభావంతో పనిచేసిన యానమదల వెంకయ్యారావు మరణం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన వెంకయ్యారావు సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ, పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన వెంకయ్యారావు వంటి నాయకులు ఉండటం గర్వకారణమని, మల్లవల్లి గ్రామ అభివృద్ధిలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన ఆయన ఆకస్మిక మరణం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బలవర్దనరావుతో పాటు వేగిరెడ్డి పాపారావు, దయాల రాజేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణు, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, వీరమాచినేని సత్య ప్రసాద్, ముల్పూరి సాయికళ్యాణి తదితర నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఈ పర్యటనలో పుట్టా సురేష్, గుండపనేని ఉమప్రసాద్, చింతల వెంకటశివ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలంలో ఎమ్మెల్యే యార్లగడ్డ విస్తృత పర్యటన..
## కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ





**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**

అనంతరం బాపులపాడు మండలంలో పలువురు కార్యకర్తల నివాసాలకు వెళ్లిన యార్లగడ్డ, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మల్లవల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వేముల వేణు తల్లి వేముల రంగమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వీరవల్లి గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ మాతృమూర్తి సీతా లక్ష్మి మృతి చెందడంతో వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రంగన్నగూడెం గ్రామంలో యెనిగల్ల శేఖర్ అమ్మమ్మ ఆలపాటి పుష్పావతి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీ నారాయణ సోదరుడు కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కోటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్టీ కాలనీ లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన జూలకంటి శోభారాణి




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 22;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి ఎస్టీ కాలనీలో ఎంజీఎన్ఆర్జిఎస్ గ్రాంట్ 20 లక్షల రూ.లతో సీసీ రోడ్లకు మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శ్రీమతి శోభారాణి శంకుస్థాపన చేశారు.

ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## డ్వాక్రా మహిళలకు ఈ-నారి సువర్ణ అవకాశం-వెలుగు ఏపిఎం అశోక రెడ్డి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 22:**

డ్వాక్రా మహిళలకు ఈ-నారి ఒక సువర్ణ అవకాశం అని ఒంటిమిట్ట వెలుగు ఏపిఎం అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఒంటిమిట్టలోని శ్రీ శక్తి భవన్లో ఈ-నారి సిఆర్పి శిక్షణకార్యక్రమంనిర్వహించరుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. అందులో ఈ- నారి ఒకటి అన్నారు.

## మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో జరిగిన పార్టీ బలోపేత శిక్షణ తరగతులు
## పాల్గొన్న కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 22;**

మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ బలోపేత శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతుల్లో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన రామాంజనేయులు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జనవరి 22;**

పల్నాడు జిల్లా లోని కోటప్పకొండ పర్యటన సందర్భంగా జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు బూసా రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జూలకంటి బ్రహ్మనందరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి : శేషగిరిరావు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 22;**

నేడు అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా కారంపూడిలో విద్య, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నిర్వహించనున్న వేడుకల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు.

అనంతరం ఉదయం 11.30 నిమిషాలకు పశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. కావున కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు కోరుతున్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

**- అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి**
**- అభివృద్ధి కార్యక్రమాలపై ఆకట్టుకునేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి**
**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 22 :-**

ఈ నెల 26న స్థానిక మదనపల్లి బెంగళూరు రోడ్డు లోని బీటీ కళాశాల మైదానంలో జరిగే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు.

గురువారం మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై డిఆర్ఓ మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించికార్యక్రమాన్నివిజయవంతంచేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకుప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలనిసంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు.

బీటీ కళాశాల మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులను, కార్లు, ఆటోలు తదితర వాహనాలను దారి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

అత్యవసర చికిత్స, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకొనే విధంగా మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయాలని జిల్లా వైద్యాధికారి కి సూచించారు.

## పదేళ్ల క్రితం నాటి హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు: అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 22:**

సోమల పోలీస్ స్టేషన్ పరిధిలో 2016 వ సంవత్సరంలో జరిగిన ఒక హత్య కేసులో నేరస్తులకు గౌరవనీయ మదనపల్లె రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా శాస్త్రీయ ఆధారాలతో, పక్కాగా సాక్ష్యాలను ప్రవేశపెట్టిన పోలీస్ అధికారులను మరియు ప్రాసిక్యూషన్ బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లిఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

**కేసు వివరాలు:**

2016 జనవరి 25వ తేదీన సోమల మండలం, ఇరికిపెంట పంచాయతీ ఎర్రమిట్ట గ్రామంలో వి. కమలమ్మ (47) అనే మహిళ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై సోమల పోలీసులు కేసు (జతీ.చీశీ.2/2016) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**కోర్టు తీర్పు:**

గౌరవనీయ రెండవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి.వి.ఎస్. సూర్యనారాయణ మూర్తి గారు ఈ కేసును విచారించి, నిందితులపై నేరం రుజువు కావడంతో తీర్పు వెలువరించారు.

**నిందితులు:**

ఏ 1 – వీరపల్లి శ్రీనివాసులు నాయుడు (48), ఏ 2 – వి. గంగులమ్మ (70).

**శిక్ష:** వీరిద్దరికీ సెక్షన్ 302 IPC కింద జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి రూ. 5000 జరిమానా. సెక్షన్ 324 కింద మరో ఏడాది జైలు శిక్ష మరియు రూ. 1000 జరిమానా విధించారు. (మొత్తం జరిమానా రూ. 12,000).

నేరంలో పాలుపంచుకున్నట్లు తగిన ఆధారాలు లేనందున ఏ 3 (వెంకటరమణ నాయుడు)ను కోర్టు విడుదల చేసింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. "బాధితులకు న్యాయం జరగాలంటే దర్యాప్తులో నాణ్యత చాలా ముఖ్యం. పదేళ్ల క్రితం నాటి కేసు అయినప్పటికీ, పట్టువదలక సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా చేసిన సోమల పోలీసులను, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్. శైలజ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నేరస్తులు ఎవరైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ తీర్పు మరొకసారి నిరూపించింది" అని పేర్కొన్నారు.

నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన కొలిక్కి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్క అధికారి ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

## రాబోయే రాజకీయ సవాళ్లకు సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధమవడమే లక్ష్యంగా నియోజకవర్గ సంస్థాగత నిర్మాణం

**- నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్.**
**- రామసముద్రంలో వైసిపి సంస్థాగత సమావేశం.**





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 22 జనవరి :**

వైయస్సార్ సిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, రాబోయే రాజకీయ సవాళ్లకు సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధమవడమే లక్ష్యంగా పార్టీ అదిష్టనం ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సంస్థాగత నిర్మాణం చేపట్టడం జరిగిందని నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రామసముద్రం మండలంలో సమావేశాన్ని నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా రామసముద్రం మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డిని పరిచయం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణం పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి ఆద్వర్యంలో నేటి నుండి జరుగుతోందని, నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని సూచించారు. అనంతరంసమావేశాన్ని ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మరింత పటిష్టంగా తీర్చిదిద్దే దిశగా సమాయత్తం కావడమే సమావేశ ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల కమిటీల నియామకాలకు సంబంధించి చేపడుతున్న ప్రక్రియను సవివరంగా వివరించారు. పార్టీ నిర్మాణం వ్యవస్థబద్ధంగా, పారదర్శకంగా జరగనున్నట్లు స్పష్టం చేశారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయమని అందుకు పార్టీ బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని వివరించారు.

పునాదులు గట్టిగా వున్నప్పుడే పార్టీ బలంగా వుంటుంది. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారికి భాధ్యతలు అప్పగించే దిశగా గ్రామస్థాయిలో సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని వెల్లడించారు. ప్రజలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను వైసిపి నాయకులు, కార్యకర్తలు అందించి పుచ్చుకొని గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి నగదు రూపంలో లబ్ది చేకూర్చే చర్యలు కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేపట్టిందని నొక్కి చెప్పారు. ప్రజలకు ఇదే విషయాన్ని మళ్ళీ, మళ్ళీ తెలియజేయాలని సూచించారు. జగన్ 2.0 లో కార్యకర్తలకే అధిక ప్రధాన్యత వుంటుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో తట్టి శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ అనిల్ రెడ్డి, కేశవ రెడ్డి, రమణా రెడ్డి, గవెన్న, రామచంద్రారెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రకాష్, రెడివెరై గౌడ్, తిమ్మయ్య, మాధవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, దర్శన్ గౌడ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## నా సమస్యను పరిష్కారం చేయండి... డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు. రమ..

**- అధికారుల వేధింపులతో మీడియా ను ఆశ్రయించిన బాధిత మహిళ**
**- నిత్యం వివాదాలకు దరితిస్తున్న కార్యాలయం**



**కృష్ణా జిల్లా-గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

..నా సమస్యను పరిష్కారం చెయ్యమని డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు రమ అనే మహిళ మీడియా ను ఆశ్రయించారు. మండల పరిధిలోని చిక్కవరం గ్రామంలో సమత వీవో లో వేగులోకి వచ్చిన వైనం అమల గ్రూప్ సభ్యురాలుగా రమ అనే మహిళ మూడు సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఈ సంవత్సరంకి సంబందించి, పదిమంది కీ నాలుగు లక్షల లోను బకాయిలు ఉండగా నావంతు చెల్లిచవలసిన 40వేలునుని వెంటనే చెల్లించాలని, మండల అధికారి అయిన సి సి విజయ్ కుమార్ తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో నా వంతు కట్టవలసిన 40 వేలు రూపాయలును బ్యాంకుకు జమ చేయడానికి నేను వెళ్ళగా పదిమంది సమక్షంలో 40 వేల రూపాయలు చెల్లించు కానీ, నిన్ను సభ్యురాలుగా గాని, లోన్ గాని ఇచ్చే ప్రసక్తే లేదు అంటూ, నాపై దుర్భాసలాడి దాడికి దిగిన బుక్ కిపర్ తంగేళ్ల మూడి కోటేశ్వరమ్మ, నువ్వుల వరలక్ష్మి,నీలం జయకుమారి, కూరపాటి సాయ,అంటూ సభ్యురాలు ఆరోపణ, నాకు ఆరు నెలలు గడువు ఉండగానే నా లోను జమ చేయాలి అంటూ నాపై దాడికి దిగిన సీసీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దౌర్జన్యం చేశారు అంటూ సభ్యురాలు మీడియాని ఆచరించింది. మా గ్రూపులో సభ్యురాలుగా ఉంటున్న నువ్వుల వరలక్ష్మి, గత ఆరు నెలలుగా డ్వాక్రా గ్రూపును చెల్లించకుండా ఉంటున్నా తనకు లోన్ ఇస్తాము, మా ఇష్టం నీ ఇష్టం వచ్చింది చేసుకో నీకు మాత్రం లోను ఇచ్చేది లేదు సభ్యురాలు నిన్ను తొలగించడమే అంటూ సీ.సీ విజయ్ కుమార్, నాకు నాభర్త చనిపోయినాడు, నాకు ఒక కుమారుడు కలడు నాకు ఏదైనా జరిగితే అమలా గ్రూపులో సభ్యురాలుగా ఉన్న వరలక్ష్మి బుక్ కీపర్ కోటేశ్వరమ్మదే బాధ్యత అంటూ సభ్యురాలు వివరణ ఇచ్చారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత కోరుతున్నారు

# మంత్రి, లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా రాజంపేటలో రక్తదాన శిబిరం









**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,జనవరి 22:**
ఆంధ్రప్రదేశ్ఐటీ & విద్యాశాఖ మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని జనవరి 23 న (శుక్రవారం)సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేసే విధంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి మెగా రక్తదాన శిబిరం చేపట్టాలని నిర్ణయించారని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు తెలిపారు.

ఈ రక్తదాన శిబిరాన్ని సాధారణ కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ప్రాణాధారంగా నిలిచే మహత్తర సేవా యజ్ఞంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాజంపేట అసెంబ్లీ పరిధిలోని ఆరు మండలాల నుంచి 600 మందికి పైగా రక్తదాతలు పాల్గొనేలా కార్యాచరణ రూపొందించారు. ప్రతి మండలం నుంచి భారీ స్థాయిలో స్పందన రావాలని, పార్టీ శ్రేణి మొత్తం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని శ్రీ జగన్మోహన్ రాజు గారు స్పష్టం చేశారు.

ప్రత్యేకంగా ఒంటిమిట్ట మండలంపై దృష్టి సారిస్తూ, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కనీసం 10 నుండి 15 మంది రక్తదాతలు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు,యూనిట్ఇంచార్జులుసమగ్రసమన్వయం తో పని చేసి రక్తదాతలను సమీకరించాలని ఆయన ఆదేశించారు. ఇది కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాకుండా, సమాజానికి జీవనాధారమైన సేవగా చూడాలని పేర్కొన్నారు.

సేవా కార్యక్రమాల ద్వారానే నాయకుల జన్మదినాలను జరుపుకోవడం తెలుగుదేశం పార్టీ సాంప్రదాయం అని, కేక్ కటింగ్, ప్రదర్శనల కంటే రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారానే సమాజానికి మంచి సందేశం వెళ్లుతుందని జగన్మోహన్ రాజు తెలిపారు. రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతి కార్యకర్త ఒక రక్తదాతను తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ,

పార్టీ శ్రేణి అంతా పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరానికితరలిరావాలని పిలుపునిచ్చారు. రక్తదానం మహాదానం అని, ఒక్కొక్కరి రక్తబిందువు అనేక కుటుంబాలకు ప్రాణదాయకంగా మారుతుందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు, యూనిట్ ఇంచార్జులు తప్పక హాజరై ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. లోకేష్ జన్మదినాన్ని ఇలాంటి మహత్తర సేవా కార్యక్రమం ద్వారా జరుపుకోవడం పార్టీకి గర్వకారణమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. యువత ముందుకు వచ్చి రక్తదానంలో పాల్గొనాలని, ప్రతి గ్రామం నుంచిగణనీయమైనస్పందనరావాలనివిజ్ఞప్తి చేశారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం ద్వారా లోకేష్జన్మదినానికి నిజమైన అర్థం చేకూరుతుందని, ఈ సేవా కార్యక్రమం ద్వారా సమాజానికి మానవతా సందేశం అందుతుందని నాయకులు పేర్కొన్నారు.

# రోడ్ భద్రత పై అన్నమయ్య జిల్లా పోలీసుల జాగ్రత్తలు

- **హైవేపై హుషారు వద్దు.. నిబంధనలే రక్షణ!**
- **రాంగ్ రూట్ ప్రయాణం.. మృత్యువుకు ఆహ్వానం.**
- **లైన్ క్రమశిక్షణ తప్పితే ముంచుకొస్తుంది ముప్పు.**
- **అన్నమయ్య జిల్లా ఎస్పీ హెచ్చరిక.**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 22:**
రహదారులు రక్తం ఓడుతున్నాయి.. అజాగ్రత్త ఆరని కన్నీరు మిగుల్చుతోంది. "కొత్త రోడ్లని మోజులోనో, కొద్ది దూరం ఆదా అవుతుందన్న ఆత్రుతతోనో నిబంధనలు తుంగలో తొక్కితే.. ఆ దారి నేరుగా మృత్యువు చెంతకే చేరుస్తుంది" అని అన్నమయ్య జిల్లా ఎస్ పి జిల్లా ప్రజలను హెచ్చరించారు.

ఇటీవలజిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలను లోతుగా విశ్లేషించిన ఆయన, వాహనదారులు మరియు హైవే పరిసర ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేక భద్రతా మార్గదర్శకాలను విడుదల చేశారు.

**అజాగ్రత్తే అసలు శత్రువు..**

జాతీయ రహదారులు వేగవంతమైన ప్రయాణానికి మారుపేరు. ఇక్కడ క్షణకాలం ఏకాగ్రత చెదరినా, చిన్న నియమాన్ని ఉల్లంఘించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా లైన్ క్రమశిక్షణ పాటించకపోవడం, వేగంగా వెళ్లే వాహనాల మధ్య అకస్మాత్తుగా లైన్ మార్చడం పెను ప్రమాదాలకు దారితీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**ఎస్పీ 'రక్షణ' సూత్రాలు:**

యూటర్న్ వరకు వెళ్లడం బద్ధకించి, తప్పు దారిలో వాహనం నడపడం ఆత్మహత్యతో సమానం. దీనిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.

నిర్ణీత వేగ పరిమితి దాటితే వాహనంపై నియంత్రణ కోల్పోవడం ఖాయం. బోర్డులపై సూచించిన వేగాన్నే పాటించండి.

మద్యం సేవించి స్టీరింగ్ పట్టుకోవడం అంటే మీ కుటుంబ సభ్యులను అనాథలను చేయడమే.

డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వాడటం వల్ల మెదడు స్పందన మందగిస్తుంది. అత్యవసరమైతే బండి ఆపి మాట్లాడండి.

హెల్మెట్, సీటు బెల్ట్ కేవలం పోలీసుల కోసం కాదు.. మీ ప్రాణాల కోసం అని గుర్తించండి.

**గ్రామస్తులూ..మీ బాధ్యత మరవకండి!**

జాతీయ రహదారి పక్కన ఉండే గ్రామ ప్రజలకు ఎస్పీ గారు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రహదారిపై పశువులను వదలడం, ధాన్యం ఆరబోయడం, అక్రమంగా డివైడర్ల మధ్య రాకపోకలు సాగించడం వల్ల భారీ వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు దాటేందుకు కేవలం అండర్పాస్ లేదా ఓవర్ బ్రిడ్జిలను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

**పోలీసులకు ఆదేశాలు:**

ప్రమాదాల నివారణలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని జిల్లా పోలీస్ అధికారులకు,

సిబ్బందికి ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. రాత్రి సమయాల్లో హైవే పెట్రోలింగ్ను ముమ్మరం చేయాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

"ట్రాఫిక్ నిబంధనలను గౌరవించడం అంటే మిమ్మల్ని మీరు గౌరవించుకోవడమే. సురక్షిత ప్రయాణంతో గమ్యం చేరండి" అని జిల్లా ప్రజలకు ఎస్పీ పిలుపునిచ్చారు.

# అమరావతి ఎస్.ఆర్.ఎమ్. యూనివర్సిటీ వద్ద ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**గన్నవరం నియోజవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**
అమరావతిలోని ఎస్.ఆర్.యం (ఎస్.ఆర్.ఎమ్.) విశ్వవిద్యాలయం వేదికగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్.ఆర్.ఎమ్. తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు, తెలుగు యువత నాయకులు యార్లగడ్డ వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్, కార్ల ర్యాలీ, మేళతాళాలు, బాణాసంచా పేలుళ్ల నడుమ ఆయనను వేదిక వద్దకు తీసుకువచ్చారు.

అనంతరం యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు. 'యువగళం' పాదయాత్రకు ముందు, ఆ తరువాత నారా లోకేష్ నాయకత్వ శైలిలో పూర్తి స్థాయి మార్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఐటీ మంత్రిగా గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీ రంగం ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేదని, కనీసం కాల్ సెంటర్లను కూడా రాష్ట్రానికి తీసుకురాలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.

నారా లోకేష్ పనితీరుతో జగన్ ఏమాత్రం పోటీ పడలేరని విమర్శించారు.

నారా లోకేష్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, రాష్ట్ర ప్రగతిలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు బోండా సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ వాకర్స్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు




**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్డు,విశాఖపట్నం,జనవరి,2**
బీచ్ రోడ్డులోని సబ్ మెరైన్ మ్యూజియం వద్ద బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ (డిస్ట్రిక్ట్ 101) ఆధ్వర్యంలో క్రీడలు మరియు యోగా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. షటిల్, రింగ్ టెన్నిస్, బాల్ త్రో వంటి వివిధ క్రీడలకు ఈ సందర్భంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డాక్టర్ దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ, 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే సూత్రాన్ని అందరూ పాటించాలని పిలుపునిచ్చారు. వ్యాయామం మరియు క్రీడల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, అనారోగ్య బారిన పడకుండా ఉండాలంటే ప్రతిరోజూ శారీరక శ్రమ అవసరమని పేర్కొన్నారు. 70 ఏళ్లు పైబడిన వారు కూడా యువకుల్లా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం చూస్తుంటే, వాకింగ్ క్లబ్బుల యొక్క గొప్పతనం అర్థమవుతోందని ఆయన కొనియాడారు. మానసిక ప్రశాంతత కోసం, రోగాల నివారణ కోసం ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగా చేయాలని సభ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడలు ఆడారు. అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్రీడా పరికరాలను సంస్థకు అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బొట్టా వేణుగోపాలరావు, కార్యదర్శి దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సంస్థ బలోపేతానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా జాలి వాకర్ వి. సత్యం గారి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# గుడివాడ రూరల్ ఎస్సై చంటిబాబు ఆధ్వర్యంలో టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం క్యాలెండర్ల ఆవిష్కరణ.




**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.22.**
గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై చంటిబాబు టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం పత్రికల 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ..**

పత్రికా రంగం సమాజానికి దిక్సూచి వంటిదని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని కోరారు. టైమ్స్ పవర్, గుడివాడ టైమ్స్, పెన్ షాట్, జనసముద్రం పత్రికలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్ కుమార్, గుడివాడ టైమ్స్ ఎడిటర్ బాపట్ల సుధీర్, పెన్షాట్ జిల్లా ఇన్చార్జ్ రేమల్లి రాజేష్, జనసముద్రం రిపోర్టర్ సుబ్రమణ్యం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జరుగనున్న యర్రబాలెం వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 22;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నేడు అనగా శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా గురువారం నుంచే దేవాలయాన్ని విద్యుత్ లైట్లతో అలంకరించారు. కావున అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి కళ్యాణం ను కనులారా తిలకించి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ కమిటీ వారు తెలియజేస్తున్నారు.

# గ్రామ రెవెన్యూ అధికారులపై పని భారం తగ్గించండి: ఆరుమళ్ళ నాగేశ్వరరావు

## తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామ రెవెన్యూ అధికారులు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 22:**
ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారులపై పెరుగుతున్న పని ఒత్తిడి కారణంగా ఇటు రెవెన్యూ డిపార్ట్మెంట్ అటు జిఎస్ డబ్ల్యూఎస్, ఎస్ డబ్ల్యుఎస్ డిపార్ట్మెంట్ రెండు డిపార్ట్మెంట్లు కలసి గ్రామ రెవెన్యూ అధికారులను పని ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఒక పక్క రెవిన్యూ పనులు చేయుచు మరో ప్రక్క జిఎస్డబ్ల్యూఎస్ వారి స్వామిత్వ, యూనిఫైడ్, పురమిత్ర, తదితర సర్వేలు చేయిస్తున్నారు. రెవిన్యూలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ క్లినిక్ (పిజిఆర్ఎస్) అర్జీలు పరిష్కరించుటలో, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ చేయుటలో, భూములకు సంబంధించి శిస్తు వసూలు టార్గెట్లు పెట్టి చేయుటలో, రీ సర్వే వర్క్ చేయుటలో, ప్రతిరోజు వచ్చే క్యాస్ట్ ఇన్కమ్ బిలేటెడ్ బర్త్, డెత్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ విషయంలో ఎంతో పని ఒత్తిడితో ప్రతిరోజు సతమతమవుతూ ఉంటే మున్సిపాలిటీ వారి పనులు, గ్రామపంచాయతీ వారి పనులు చేయాలని ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ తరుణంలో కొంతమంది గ్రామ రెవెన్యూ అధికారులు గుండెపోటుతో మరణించిన దాఖలాలు ఉన్నవి. కావున వర్క్ టు రూల్ లో భాగంగా ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు మాత్రమే ప్రభుత్వ విధులు నిర్వహిస్తామని, సెలవు రోజులలో ఎలాంటి పనులు చేయించవద్దని తదితర అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కిరణ్ కుమార్ మాచర్ల వారికి ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆరుమళ్ళ నాగేశ్వరరావు, మాచర్ల మండల అధ్యక్షులు చిరంజీవి నాయక్, ఖాజావలి, భాస్కర్, అనిత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం ఒనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## దివ్య క్షేత్రం భద్రాచలం గోదావరి నదిపై నిర్మించిన రెండవ వంతెనపై విద్యుత్ లైటింగ్ సౌకర్యం వెంటనే కల్పించాలి.

### సుప్రీం కోర్ట్ న్యాయవాది బిజెపి లీగల్ సెల్ పిట్టా.శ్రీనివాస్ రెడ్డి.

జనసముద్రం న్యూస్, జనవరి 22
బ్యూరోచీ ఉమ్మడి ఖమ్మం జిల్లా

భద్రాద్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సుప్రీం కోర్ట్ న్యాయవాది బిజెపి లీగల్ సెల్ లీడర్ పిట్టా. శ్రీనివాస్ రెడ్డి గౌరవ ప్రధానమంత్రి శ్రీ మోదీ గారికి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.
భద్రాద్రి రామయ్య దర్శనం కోసం ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు భద్రాచలం వస్తారని, వైకుంఠ ఏకాదశి, శ్రీరామనవమి, హనుమజ్జయంతి మొదలగు పర్వదినాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాదయాత్ర ద్వారా కూడా భద్రాచలం వస్తారని, పాదయాత్ర ద్వారా వచ్చే భక్తులు గోదావరి నదిపై నిర్మించిన రెండవ వంతెన పై లైటింగ్ సౌకర్యం



లేకపోవడం వల్ల పాదయాత్ర ద్వారా వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని లే ఖ ద్వారా ప్రధానమంత్రి గారికి తెలియజేయడంతో, కోట్లాది రూపాయలకేంద్ర ప్రభుత్వ నిధుల తో గోదావరి నదిపైనిర్మించిన రెండవ వంతెనపై లైటింగ్ లేదని ప్రధాని గారికి తెలియడంతో వెంటనే స్పందించిన ప్రధాని శ్రీ మోదీజీ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఈ విషయం తెలియజేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో విద్యుత్ లైటింగ్ కోసం 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు గౌరవప్రధానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెండవ వంతెన పై నేషనల్ హైవే అథారిటీ అధికారులు విద్యుత్ సరఫరా,లైటింగ్ ఏర్పాటు కోసం 40 లక్షలు రూపాయలుమంజూరుచేసినవిషయాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఖమ్మం) ఎన్ హెచ్ ఎ ఐ తెలిపారని సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## గోవిందపురం ఎల్ కు బస్సు సౌకర్యం కల్పించాలి

### ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ కు సిపిఎం గ్రామ కమిటీ వినతి పత్రం అందజేత

బోనకల్, ఖమ్మం జిల్లా
జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జనవరి 22, 2026:

మండల పరిధిలోనే గోవిందాపురం(ఎల్) గ్రామానికి ప్రజల రవాణా సౌకర్యార్థం బస్ సౌకర్యం కల్పించాలని ఖమ్మం బస్ డిపో మేనేజర్ శివప్రసాద్ ను గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం గురువారం ఖమ్మం లో కలిసి వినతిపత్రం అందజేశారు. కరోనా కంటే ముందు ఖమ్మం డిపో నుంచి ప్రొద్దుటూరు, గోవిందాపురం ఎల్ మీదుగా బోనకల్ వెళ్లేదని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. కరోనా అనంతరం బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారన్నారు. అయితే ఖమ్మం నుంచి ప్రొద్దుటూరు వరకే బస్సు వస్తుందని, అక్కడ నుంచి తిరిగి వెళుతుందన్నారు. అదేవిధంగా ఖమ్మం నుంచి బోనకల్లు మీదుగా గార్లపాడు వరకు ఆర్టీసీ బస్సు వస్తుందన్నారు. ప్రొద్దుటూరు, గార్లపాడు గ్రామాల మధ్య గోవిందాపురం ఎల్ లక్ష్మీపురం గ్రామాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వలన ప్రధానంగా చిరు వ్యాపారులు, బోనకల్ ప్రభుత్వ



జూనియర్ కాలేజీకి వెళ్లే విద్యార్థులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించారు. దీంతో డిపో మేనేజర్ శివప్రసాద్ సానుకూలంగా స్పందించారు. అవసరమైన మేరకు త్వరలోనే చర్యలు తీసుకోమంటామని హామీ ఇచ్చినట్లు లక్ష్మీపురం సొసైటీ మాజీ అధ్యక్షులు మాదినేని వీరభద్ర రావు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో ఆ గ్రామ సీపీఐ(ఎం) నాయకులు తమ్మారపు లక్ష్మణ్ రావు, నల్లమోతు నాగేశ్వరరావు, వల్లంకొండ సురేష్, గోళ్ళ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


జనసముద్రం న్యూస్, భద్రాద్రి జిల్లా ప్రతినిధి (జనవరి 22)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు,
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఇవాళ దేశంలో అనేకమైన సవాళ్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి, కేంద్ర బిజెపి ఎన్డీఏ కూటమి ప్రజల పైన భారాలు మోపుతున్నారు,కేంద్రం బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాల రాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తు చట్టాలను చేసింది ఒకవైపు ప్రజా సంక్షేమం వల్లి చేస్తూనే 11 సంవత్సరాలు పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు



ఇచ్చింది చివరికి ప్రభుత్వం అదాని అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు.కట్ట బెడుతున్నది అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలులో విద్యుత్తు సవరణ, చట్టం విత్తనం బిల్లు, విబి జి రామో జీ చట్టం, భీమా రంగలోనికి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి అణు రంగాల్లోని కి ప్రైవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసింది వీటికి వ్యతిరేకంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘాలు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా దేశాలు వారిగా జరిగే ఆందోళనలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములు కావాలని కోరుతున్నాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్అబిదా, సిఐటియు మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేష్, వై అప్పారావు, ఎస్.కె హుస్సేన్, రాధా, రేణుక, తదితరులు పాల్గొన్నారు

## 25 న పుల్లల చెరువులో ఉచితవైద్య శిబిరం.



పుల్లల చెరువు,జనవరి,23 జనసముద్రం న్యూస్.

పల్నాడు జిల్లా వినుకొండ లోని సురేష్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పుల్లల చెరువు లోఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ అన్నా.మణికంఠ సురేష్,డాక్టర్ అన్నా.మృదుల తేజస్విని ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తారని యాజమాన్యం తెలిపింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావా లనే లక్ష్యంతో వైద్యశిబిరం నిర్వహిస్టఉన్నట్లు యాజమాన్యం తెలిపింది. మండల కేంద్రమైన పుల్లల చెరువు తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సాధన హైస్కూల్ ప్రాంగణంలో 25 వతేదీఆదివారంనిర్వహిస్తున్నట్ల యాజమాన్యం తెలిపింది.

## అల్లీపూర్ లో సి. ఎం.కప్ పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఎశీబరి గౌతమి వెంకటేష్

రాయికల్ ,జనసముద్రం న్యూస్, జనవరి 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి. ఎం. కప్ పోటీలను సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్ ప్రారంభించారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ఒలింపిక్ స్థాయి వరకు క్రీడల్లో ప్రతి ఒక్కరు ఎదగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారని తెలుపడంతో పాటు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ప్రతి ఒక్కరు మానసికోల్లసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందిందని అన్నారు
ఈక్రీడల్లో ఎంపికైన క్రీడాకారులుమండల పోటీల నుండి ప్రతిభ గలవారు రాష్ట్రస్తాయి వరకు



పాల్గొంటారని తెలిపారు
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినయ్, ప్రధానోపాధ్యాయులు కిరణ్,గ్రామ కార్యదర్శి శేఖర్,





గ్రామ పెద్దలు వెంకటేష్, పి. డి. కృష్ణప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడలు ఐక్యతను, ఏకాగ్రతను పెంపొందిస్తాయి.

### రాధిక హైస్కూల్లో వీ ప్లే, వి విన్ అనే నినాదంతో వార్షిక క్రీడలను ప్రారంభించిన సీఐ నాగబాబు.

మణుగూరు:22:జనవరి:2026:
జనసముద్రం న్యూస్,

క్రీడలు ఏకాగ్రతను, ఐక్యతను చాటిచెబుతాయని మణుగూరు సిఐ నాగబాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు గురువారం మణుగూరు పట్టణంలో గల రాధికా కాన్సెప్ట్ హైస్కూల్లో వీ ప్లే -వి విన్ అనే నినాదంతో పాఠశాల యాజమాన్యం వార్షిక క్రీడలను ప్రారంభించారు. ఈ యొక్క క్రీడలు ఈనెల 22, 23,24, తేదీలలో నిర్వహించబడతాయని తెలిపారు. క్రీడలకు ముందుగా పాఠశాల ప్రాంగణం అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సీఐ పి. నాగబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలు అనేవి విద్యార్థి విద్యార్థి జీవితం వృద్ధి చెందటంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఆటల ద్వారా,శారీరిక,మానసిక, మరియు క్రమశిక్షణతో కూడిన జీవితం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఐక్యతని, మరియు ఏకాగ్రతని, సృజనాత్మకమైన నైపుణ్యాలు మెరుగుపరుస్తాయని తెలుపుతూ విద్యార్థినీ, విద్యార్థుల్లో క్రీడా ఉత్సాహాన్ని నింపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం నరేష్ మాట్లాడుతూ ప్రత్యేకంగా మణుగూరు నుంచి తమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర క్రీడల్లో సైతం



రాణిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా అటువంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని రానున్న రోజుల్లో ఎంతోమంది తమ పాఠశాల నుండి రాష్ట్ర క్రీడలకు ప్రాతినిధ్యం వహించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం, జిల్లాస్థాయిలో ఆటల ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు.
తదనంతరం ముఖ్య అతిథి అయిన పి నాగబాబు కి పాఠశాల మార్చి పాస్ట్ స్టూడెంట్స్ గౌరవ వందనం చేశారు.
జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ డైరెక్టర్స్, సిహెచ్ జై సింహారెడ్డి, జి సంపత్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నూకారపు రమేష్ , ఇన్చార్జి మేడం ఉషా మరియు కీర్తి, పి ఈ టి లు నరేందర్, చంద్రకళ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బోధ నేతల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram